ప్రజాశక్తి
శుక్రవారం 15 మార్చి 2024 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



తిరువూరులో నిరసన తెలుపుతున్న వివిధ సంఘాల నేతలు

'చలో ఢిల్లీ'కి సంఘీభావం

• కేంద్రం వైఖరిపై నిరసనలు

సంయుక్త కిసాన్ మోర్చా, వ్యవసాయ కార్మిక, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యాన చేపట్టిన 'చలో డిల్లీ' కార్యక్రమానికి మద్దతుగా గురువారం ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో ప్రదర్శనలు జరిగాయి. ఢిల్లీల్లో రైతులు సుదీర్ఘకాలం సాగించిన పోరాటం నేపథ్యంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇచ్చిన రాతపూర్వక హామీలను వెంటనే అమలు చేయాలని, కొత్తగా తెచ్చిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనలు తెలిపారు. రైతు, కౌలు రైతు, కార్మిక, కర్షక సంఘాల ఆధ్వర్యాన 19 కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు జరిగాయి. ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ, ఎ.కొండూరు, రెడ్డిగూడెం, వత్సవాయి, విస్సన్నపేట, గంపలగూడెం, తిరువూరు, జగ్గయ్యపేట, నందిగామలో, కృష్ణాజిల్లా మచిలీపట్నం, ఉయ్యూరు, చల్లపల్లి, పెడన, గుడివాడ, బంటుమిల్లి, కంకిపాడు, పామర్రు, తోట్లవల్లూరు, మొవ్వల్లో ఆందోళనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ బిజెపిని ఓడించడం ద్వారానే వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు పురోభివద్ధి చెందుతాయన్నారు.

(పూర్తి వివరాలు లోపలి పేజీల్లో)

మచిలీపట్నంలో నిరసన తెలుపుతున్న వివిధ సంఘాల నేతలు



టిడిపిలో అసంతృప్తి సెగలు

◆పలువురు రాజీనామా ◆బోడేకు టికెట్ నిరాకరణ
◆స్వతంత్రంగా పోటీ చేస్తానని ప్రకటన
◆ఆందోళనలో వసంత, దేవినేని, బొమ్మసాని, మండలి
◆పశ్చిమపై బిజెపి కన్ను ? ◆గందరగోళంలో పోతిన

ప్రజాశక్తి - కృష్ణా, విజయవాడ ప్రతినిధులు

తెలుగుదేశం పార్టీలో అసంతృప్త సెగలు రాజుకున్నాయి. ఆ పార్టీ శ్రేణుల్లో గందరగోళ పరిస్థితులు కొనసాగుతూనే ఉన్నాయి. పార్టీ అధినేత చంద్రబాబు గురువారం పలు నియోజకవర్గాలకు ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో తమ పేర్లు లేకపోవడంతో కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లోని పలువురు ఆశావహులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అధిష్టానం తీరుపై మండిపడ్డారు. చంద్రబాబు గురువారం ప్రకటించిన రెండో జాబితాలో 34 మంది అభ్యర్థులను ప్రకటించారు. దీంతో మొత్తం 128 నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించినట్లయింది. ఇంకా 16 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. రెండో జాబితాలో కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో టిడిపి సీనియర్ నేతలకు చోటు దక్కలేదు. దీంతో టికెట్ కోసం ఎంతో ఆశగా ఎదురుచూసిన నేతలకు తీవ్ర నిరాశ ఎదురైంది. పెనమలూరులో మాజీ శాసనసభ్యులు బోడే ప్రసాద్‌కు టికెట్ లేదని చంద్రబాబు నుంచి గురువారం ఫోన్ వచ్చింది. "కొన్ని అనివార్య కారణాలతో సీటివ్వలేకపోతున్నాము" అని చెప్పడంతో బోడే తీవ్ర అసహనానికి గురయ్యారు. ఇప్పటి వరకు పెనమలూరు టికెట్ తనదేనని చెప్పుకుంటూ క్షేత్రస్తాయిలో ప్రచారం చేసుకుంటున్న ఆయన తీవ్ర నిరాశకు లోనయ్యారు. చంద్రబాబు చెప్పినట్లుగానే రెండో జాబితాలో బోడే పేరు లేకపోవడంతో కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీకి మూకుమ్మడి రాజీనామాలు చేస్తామని ప్రకటించారు. అధినేత తీరుపై బోడే అనుచరులు, కార్యకర్తలు మండిపడుతున్నారు. 40 ఏళ్లుగా పార్టీలో ఎందుకున్నామా అనిపిస్తోందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "బోడే ప్రసాద్ పెనమలూరు నియోజకవర్గంలో ఇప్పటి వరకు కాలికి బలపం కట్టుకుని తిరిగారు. చంద్రబాబు జైల్లో ఉన్న సమయంలో 53 రోజులు నిరాహార దీక్షలు చేశారు. నేటి నుంచి టిడిపి, చంద్రబాబు ఓటమే లక్ష్యంగా పనిచేస్తాం. చంద్రబాబు సిఎం కుర్చీలో ఎలా కూర్చుంటారో చూస్తాం" అంటూ మండిపడ్డారు.

పెనమలూరులోని బోడే కార్యాలయం వద్దకు ఆయన అనుచరులు, టిడిపి నేతలు పెద్దసంఖ్యలో చేరుకుని అధిష్టానం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి పదవులకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే పార్టీకి రాజీనామాలు చేస్తూ అధిష్టానానికి లేఖలు పంపుతున్నారు. కార్యకర్తల నిర్ణయం మేరకు పెనమలూరు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని ఆయన ప్రకటించారు. ఈ నేపథ్యంలో బోడే అనుచరులు చివరి ప్రయత్నంగా టిడిపి కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి టికెట్ ఇవ్వాలని అడిగేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది.

పెనమలూరు రేసులో నలుగురు నేతలు

టిడిపి పెనమలూరు అభ్యర్థిపై పార్టీ అధిష్టానం ఇంకా స్పష్టత ఇవ్వలేదు. దేవినేని ఉమామహేశ్వరరావు, ఎంఎస్.బేగ్, వసంత కృష్ణప్రసాద్, చంద్రశేఖర్ పేర్లను అధిష్టానం పరిశీలిస్తున్నట్లు తెలిసింది. వీరి పేర్లతో నియోజకవర్గంలో సర్వే జరుగుతున్నట్లు తెలిసింది. సర్వేలో ఎక్కువ మంది మద్దతు ఇచ్చిన వారికి టికెట్ వస్తుందనే (మిగతా 6లో)



మీడియాతో మాట్లాడుతున్న బోడే ప్రసాద్

స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తా : బోడె

పెనమలూరులో తాను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని బోడే ప్రసాద్ ప్రకటించారు. టిడిపి అధిష్టానం నిర్ణయంపై కార్యకర్తలతో చర్చించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పెనమలూరులో చంద్రబాబు కుటుంబ సభ్యులెవరు వచ్చి పోటీచేసినా గెలిపించుకుంటామని అన్నారు. బయట వ్యక్తులను మాత్రం అంగీకరించే పరిస్థితి లేదన్నారు. ఐదేళ్లుగా నియోజకవర్గంలో కార్యకర్తలను, అభిమానులను కన్నబిడ్డల్లా, కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చానన్నారు. టిడిపిని అభివృద్ధి చేస్తూ వచ్చానన్నారు.

ఇబిసి నేస్తం జమ

● ఎన్‌టిఆర్ జిల్లాలో 18,861 మందికి రూ.28.29 కోట్లు
● కృష్ణాజిల్లాలో 9,938 మందికి రూ.14.90 కోట్లు

ప్రజాశక్తి - విజయవాడ, కలెక్టరేట్ (కృష్ణా) : నిరుపేదలు ఆర్థికంగా బలోపేతమైతేనే సమాజం అభివృద్ధి చెందుతుందని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, కృష్ణాజిల్లా సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి గురువారం నంద్యాల జిల్లా బనగానపల్లె నుండి వైఎస్సార్ ఈబీసీ నేస్తం పథకం ద్వారా మహిళలకు ఆర్థిక సహాయాన్ని బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విజయవాడ, మచిలీపట్నంలలో జరిగిన కార్యక్రమాల్లో డిల్లీరావు, గీతాంజలి శర్మ పాల్గొన్నారు. విజయవాడ కలెక్టరేట్ వీడియోకాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు బ్యాంక్ నమూనా చెక్కును అందించారు. అనంతరం కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ జిల్లాలో 18,861 మంది అగ్రవర్ణ పేద మహిళలకు రూ.28.29 కోట్ల లబ్ధి చేకూరుస్తున్నామని చెప్పారు. మొదటి విడతగా 2021-22లో 17,610 మందికి రూ.26.42 కోట్లు, రెండో విడతగా 2022-23లో 19,482 మందికి రూ.29.22 కోట్లు, ద్వైవార్షిక మంజూరులో భాగంగా 580 మందికి రూ.87 లక్షలు..మొత్తంగా 37,672 మందికి రూ.56.51 కోట్ల జమ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ, గౌడ కార్పొరేషన్ల చైర్మన్లు కె.గీతాంజలి దేవి, ఎం.శివరామకృష్ణ, ఏపిఐడిసి చైర్మన్ బండి పుణ్యశీల, వక్ఫ్‌బోర్డ్ అధ్యక్షులు గౌస్ మొహిద్దీన్ పాల్గొన్నారు. మచిలీపట్నంలోని కలెక్టరేట్ విసి హాల్‌లో జెసి గీతాంజలి శర్మ జిల్లాలో 9,938 మందికి రూ.14.90 కోట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2021-22 నుండి ఇప్పటివరకు 21,725 మందికి రూ.32.58 కోట్ల మేర ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కెడిసిసి బ్యాంకు చైర్పర్సన్ తాతినేని పద్మావతి, జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె రాజేంద్ర బాబు పాల్గొన్నారు.



విజయవాడలో నమూనా చెక్కు అందిస్తున్న కలెక్టర్ డిల్లీరావు



మచిలీపట్నంలో నమూనా చెక్కు అందిస్తున్న జెసి గీతాంజలి

'సెంట్రల్'లో సిపిఎంను గెలిపించండి

● ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, రాష్ట్ర నేత కాశీనాథ్
● బిజెపి కూటమిని, వైసిపిని ఓడించాలని పిలుపు
● వామపక్షాల హయాంలోనే విజయవాడ అభివృద్ధి

ప్రజాశక్తి - విజయవాడ : ప్రత్యేక హోదా రాజధానికి నిధులు, నిర్మాణం ఊసే ఎత్తకుండా, ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చని మోడీ, బిజెపిలను, దానిని బలపరుస్తున్న టిడిపి, జనసేన పార్టీలను, నిరంకుశ వైసిపిని ఓడించాలని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ పిలుపునిచ్చారు. విజయవాడ అభివద్ధికి సెంట్రల్ నియోజకవర్గంలో నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతున్న సిపిఎంకు ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నగరంలోని శ్రీశ్రీ భవన్లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో డివి.కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రానికి బిజెపి ద్రోహం చేసిందన్నారు. రాజధాని నిధులు, ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని ప్రకటించిన మోడీ అవేమీ ఇవ్వకుండా మొండి చేయి చూపారన్నారు. తాజాగా సిఎఎ నోటిఫికేషన్ జారీ చేసి మతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చు రేపి, ఎన్నికల్లో పబ్బం గడుపుకోవాలని ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి బిజెపితో టిడిపి, జనసేన పార్టీలు పొత్తు పెట్టుకోవడం హేయమన్నారు. రాష్ట్రానికి (మిగతా 6లో)



మీడియాతో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, చిత్రంలో డి.కాశీనాథ్, కె.శ్రీదేవి తదితరులు



రంజాన్ దీక్షల వేళలు

ఇఫ్తార్ : శుక్రవారం సాయంత్రం 6.31
సహర్ : శనివారం ఉదయం 5.02

మైలవరం టిడిపిలో వీడని ఉత్కంఠ !

ప్రజాశక్తి-మైలవరం: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మైలవరం నుండి టిడిపి తరపున పోటీ చేసే అభ్యర్థి విషయంలో ఉత్కంఠ ఇంకా కొనసాగుతూనే ఉంది. టిడిపి అధిష్టానం 34 మందితో రెండో విడత జాబితాను గురువారం ప్రకటించింది. ఎన్టీఆర్ జిల్లాలో ఒక్క మైలవరం తప్ప తిరువూరు, జగ్గయ్యపేట, నందిగామ, విజయవాడలోని మూడు నియోజకవర్గాల్లో అభ్యర్థులను మొదటి జాబితాలోనే ప్రకటించింది. రెండో విడతలోనైనా మైలవరం అభ్యర్థి ప్రకటన ఉంటుందని భావించిన వారికి నిరాశే మిగిలింది. మైలవరం టిడిపి నుండి వసంత కృష్ణప్రసాద్ పోటీ చేస్తారని గత కొన్ని రోజులుగా నియోజకవర్గంలో ప్రచారం జోరుగా సాగింది.


వసంత


ఉమా

మైలవరం నుంచి రెండు సార్లు గెలిచిన మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కూడా మొదటి జాబితాలో తన పేరు ఉంటుందని అనుకున్నారు. వసంత రాకను దేవినేని ఉమాతో పాటు మరికొందరు టిడిపి నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారు. మైలవరం సీటు తనదేనని మొన్నటి వరకు ఉమా పలు కార్యక్రమాలు చేస్తూ వసంతపై విమర్శలు గుప్పించారు. గత పది రోజులుగా దేవినేని ఉమా, బొమ్మసాని సుబ్బారావు ఇద్దరూ ఒక్కసారిగా సైలెంట్ అయిపోయారు. దీంతో వసంత నియోజకవర్గంలోని మైలవరం, రెడ్డిగూడెం, జి కొండూరు, ఇబ్రహీంపట్నం మండలాల్లోని టిడిపి అగ్ర నాయకులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో రెండో జాబితాలో వసంత పేరు ఉంటుందని అందరూ భావించినా పేరు లేకపోవడంతో నాయకులు ఒక్కసారిగా అయోమయంలో పడ్డారు. ఈ క్రమంలో మరో అభ్యర్థిని అధిష్టానం తెరపైకి తీసుకొస్తుందేమోనని చర్చ జోరుగా సాగుతుంది.

కంచికచర్లలో ఎంఎల్‌ఎ పర్యటన

ప్రజాశక్తి-కంచికచర్ల: ప్రభుత్వ పరిపాలన బాగుందో ప్రజలు ఆలోచించుకొని మంచి చేసే వారికే రానున్న ఎన్నికలలో మద్దతు ఇచ్చి



గెలిపించాలని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రజలను కోరారు. కంచికచర్ల సచివాలయం 3 పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల బుక్ లెట్ లను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్‌రావు ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న పాలనలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా పథకాలు అందుతున్నాయన్నారు. ప్రభుత్వం నియమించిన వాలంటీర్లే ప్రతి ఇంటికి వెళ్లి అర్హులను గుర్తించి పథకాలకు ఎంపిక చేస్తున్నారని చెప్పారు.

ఎన్‌టిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్‌గా నాగరాజు



ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఎన్‌టిటిపిఎస్ నూతన చీఫ్ ఇంజనీర్‌గా నాగరాజు గురువారం బాధ్యతలు చేపట్టారు. కడప రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్ సీఈగా పనిచేస్తూ ఎన్‌టిటిపిఎస్‌కు బదిలీ అయ్యారు. ఎన్‌టిటిపిఎస్ సిఇగా పని చేస్తున్న నవీన్ గౌతమ్ విద్యుత్ సౌధాకు బదిలీ అయ్యారు.

కుట్టుమిషన్లు పంపిణీ

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం లబ్ధిదారులైన మహిళలకు కుట్టుమిషన్లను నందిగామ ఎంఎల్ఎ డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పంపిణీ చేశారు. జిల్లా పరిషత్ నిధులతో మంజూరైన 20 కుట్టు మిషన్లు ను శిక్షణ పొందిన మహిళలకు అందజేశారు. మండలంలోని ఇద్దరు రైతులకు రూ.2 లక్షల వ్యయంతో జలకళ బోర్లు కు సబ్ మెరిసిబుల్ మోటర్లను, పైపులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో నందిగామ ఎంపిపి ఆకుల హనుమంతరావు, కరీముల్లా, చిరుమామిళ్ల చైతన్య కుమార్, వైస్ ఎంపిపి చిన్నం పిచ్చయ్య పాల్గొన్నారు.

జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం పట్టణంలోని స్థానిక జనసేన పార్టీ కార్యలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా సంయుక్త కార్యదర్శి ఈమని కిషోర్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ మోసిన్ అహ్మద్, జనసైనికులు రాం ప్రసాద్, బాబులు, రాజు, నరసింహ, రాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు. **విస్సన్నపేట:** జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని విస్సన్నపేట బస్టాండ్ సెంటర్లో జనసేన జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నందమూరి తిరుమలరావు, షేక్ యాసిన్, నందమూరి వెంకటేశ్వరరావు, అడపా శ్రీనివాసరావు చింతల తేజ తదితరులు పాల్గొన్నారు. **రెడ్డిగూడెం:** రెడ్డిగూడెం మండల పార్టీ కార్యాలయం వద్ద, ప్రధాన సెంటర్ వద్ద జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చాపలమడుగు కాంతారావు, ముప్పిడి నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం నుండి గోపిరాజు బహిష్కరణ

ప్రజాశక్తి-ఎ.కొండూరు: పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న దాణావతు గోపిరాజును సిపిఎం నుండి బహిష్కరించినట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు తెలిపారు. మండలంలోని కుమ్మరికుంట్ల శాఖలో సభ్యుడుగా ఉన్న ఆయనను సిపిఎం నుండి బహిష్కరించాలని పార్టీ గ్రామ శాఖ ఏకగ్రీవంగా తీర్మానించినట్లు తెలిపారు. ఇక నుండి గోపిరాజుకు సిపిఎంతో ఎటువంటి సంబంధాలు ఉండవని వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు.

ఓటు హక్కుపై అవగాహన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు దాన్ని ప్రతి ఒక్కరూ వివేకంతో విచక్షణతో ఆలోచనలను నిమ్రా ఫార్మసీ కళాశాల విద్యార్థులు అవగాహన సదస్సును నిర్వహించారు. ఇందులో భాగంగా 50 మంది విద్యార్థులు బ్యానర్స్‌తో ర్యాలీ నిర్వహించి జూపూడి గ్రామంలోని కొండపల్లి ఖిల్లా రోడ్డు కాలిని ప్రజలకు అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మంచి అవగాహన ఇస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

మంచినీరు కలుషితంపై నిరసన



ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్: 62వ డివిజన్ ప్రాంతంలో దాదాపు 15 రోజుల నుంచి తాగునీరు కలుషితమై మురికి నీరుగా రావడంతో స్థానిక ప్రజలు గురువారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర నాయకురాలు కె.శ్రీదేవి మాట్లాడుతూ దాదాపు 15 రోజులుగా తాగునీరు మురికి నీరుగా వస్తున్నా పాలకులు, అధికారులు చోద్యం చూస్తున్నారు తప్ప పట్టించుకోవడంలేదన్నారు. కలుషితమైన నీరు తాగిన వారు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే ఆయా ప్రాంతాలకు వాటర్ ట్యాంకర్ల ద్వారా నీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి వర్గ సభ్యులు కె.దుర్గారావు, డివిజన్ ఇంచార్జ్ ఎన్.నాగేశ్వరరావు పాల్గొన్నారు



విద్యాసాగర్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: గత మూడు దశాబ్దాలుగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల గళాన్ని తన శక్తి మేరకు వినిపిస్తూ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభావవంతమైన పాత్ర పోషిస్తున్న ఎన్టీఆర్ జిల్లా ఎన్జీవో సంఘ అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ నాయకత్వం స్ఫూర్తిదాయకమని ఏపీ ఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెవి శివారెడ్డి అన్నారు. గాంధీనగర్‌లోని ఎన్జీవో హోంలో విద్యాసాగర్ జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు విద్యాసాగర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ పురుషోత్తమ నాయుడు నాగభూషణం, రంగారావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

మాచవరం పోలీస్‌స్టేషన్లో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-విజయవాడ: డిసిపి అధిరాజ్ సింగ్ రాణా మాచవరం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, ఇండెక్స్, వివిధ క్రైమ్ రికార్డ్స్ లను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను, స్టేషన్ లో సీజ్ చేయబడిన వాహనాలను, లాకప్ గదులను, కంప్యూటర్ గదులను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు, సలహాలను ఇచ్చారు. అదేవిధంగా స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదిదారులతో మాట్లాడి చట్టపరిధిలో వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా డి.సి.పి అధిరాజ్ సింగ్ రాణా అధికారులు మరియు సిబ్బందితో మాట్లాడుతూ స్టేషన్‌ల పరిది లో పెండింగ్ కేసులను తగ్గించాలి అని, బీట్స్ బాగా పెంచి స్టేషన్ పరిధిలో జరిగే నేరాలపై దష్టి సారించాలని, అక్రమ రవాణా మరియు అసాంఘిక కార్యకలాపాలపై దష్టి సారించి నిఘా పెంచి వాటి పై పూర్తిస్థాయి నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ గుణరాం, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.





'పోరాటాలను అణిచివేయడం దుర్మార్గం'

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: డాక్టర్ ఎన్టీటిపిఎస్ నుండి వచ్చిన కాలుష్యంతో విసుగు చెంది ప్రజలు పోరాట బాట పడితే దానిని అణచి వేసే ప్రయత్నం చేయటం దుర్మార్గమైన చర్య అని కాలుష్య నివారణ పోరాట సమితి సభ్యులు మండిపడ్డారు. కొండపల్లిలో గురువారం రాత్రి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోరాట సమితి సభ్యుడు భద్ర మాట్లాడుతూ తనను జెన్కో యాజమాన్యం పిలిచి బెదిరింపులకు గురిచేసిందని తెలిపారు. పోరాటంలో చురుకుగా ఉన్నందునే తనపై బెదిరింపులకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశాడు. పోరాట సమితి అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్ మాట్లాడుతూ ఇలాంటి కుట్రలతో పోరాటాన్ని అడ్డుకోలేరన్నారు. నియంత్రణ చర్యలు చేపట్టకుండా పోరాటం చేస్తున్న వారిపై ఇలాంటి చర్యలు తీవ్ర అభ్యంతరకరమని అన్నారు. పోరాట సమితి ప్రధాన కార్యదర్శి షేక్ కరీముల్లా మాట్లాడుతూ అనవసర అపోహతో విభేదాలు సృష్టించి పోరాటాన్ని బలహీనపరిచే విధంగా ఎన్టీటీపీఎస్ యాజమాన్యం కుట్రలు చేస్తుందని, ప్రజాబలంతో జరుగుతున్న పోరాటం, శాంతియుతంగా జరుగుతున్న పోరాటం కాబట్టి ఎవరు అడ్డుకోలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో పోరాట సమితి సభ్యులు వెంకటరామిరెడ్డి, హైదర్, మాధురి,రఫీ, భవాని, లక్ష్మి, సుజాత, అనిల్ డ్యాని తదితరులు పాల్గొన్నారు.

రెడ్డిగూడెంలో వసంత పర్యటన

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: గురువారం సాయంత్రం స్థానిక తెలుగుదేశం నాయకులతో కలసి ఎమ్మెల్యే వసంత కష్ణ ప్రసాదు రెడ్డిగూడెం గ్రామంలో విస్తత పర్యటన చేశారు. పార్టీ ముఖ్య నేతలు నాయకులు కార్యకర్తలను కలిసి వారితో మాట్లాడారు. రానున్న ఎన్నికలు చాలా కీలకమైనవని రాష్ట్రంలో చంద్రబాబు పాలన కోసం ప్రజలంతా ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ నెల 17న చిలకలూరిపేట వద్ద ప్రధాని మోదీ, చంద్రబాబు నాయిడు, పవన్ కళ్యాణ్ అధ్యర్యంలో జరుగుతున్న బహిరంగ సభ విజయవంతం కోసం అవసరమైన ఏర్పాట్లు గురించి స్థానిక నాయకులతో చర్చించారు.

అదనపు తరగతి గదులు ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు-నేడు కార్యక్రమంతో ప్రభుత్వ విద్యాలయాలు పున:వైభవం సంతరించుకుంటున్నాయని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. చుండూరు వెంకటరెడ్డి మున్సిపల్ హైస్కూల్ నందు 14వ ఆర్థిక సంఘం నిధులు రూ. 1.50 కోట్లతో నిర్మించిన పది అదనపు తరగతి గదులను పశ్చిమ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంఛార్జి వెలంపల్లి శ్రీనివాస్ తో కలిసి గురువారం ఆయన ప్రారంభించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తొలి ప్రాధాన్యతగా ప్రభుత్వ స్కూళ్లను అభివద్ధి పరిచే బాధ్యత తీసుకుందని మల్లాది విష్ణు అన్నారు. క్వాలిఫైడ్ టీచర్లు, విశాలమైన తరగతి గదులు, చక్కని మరుగుదొడ్లు, ఫర్నీచర్ తో ఈ ప్రభుత్వంలో పాఠశాలలన్నీ విలసిల్లుతున్నాయని చెప్పుకొచ్చారు. అదే తెలుగుదేశం హయాంలో విద్యాలయాలు శిథిలావస్థలో ఎప్పుడు కూలిపోతాయో తెలియని దయనీయ పరిస్థితులలో ఉండేవని.. కానీ నేడు సకల వసతులతో కళకళలాడుతున్నాయన్నారు. సీవీఆర్ హైస్కూల్ ఇందుకు చక్కని ఉదాహరణగా చెప్పుకొచ్చారు. వెలంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. చదువుతోనే పేదరికాన్ని నిర్మూలించగలమని బలంగా నమ్మే వ్యక్తి సీఎం జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ(ఇంజనీరింగ్) శ్రీనివాస్, డీఈ గురునాథం, ఏఈ వెంకటేష్, హైస్కూల్ ప్రిన్సిపల్ సి. హెచ్.వి సుబ్రహ్మణ్యం,


తరగతి గదులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేలు విష్ణు, వెల్లంపల్లి

స్థానిక కార్పొరేటర్ బాల స్వామి పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. నియోజకవర్గంలో 10 మందికి మంజూరైన రూ. 10.94 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆంధ్రప్రభ కాలనీలోని జనహిత సదనములో గురువారం ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు.

ఎన్నికల ఖర్చుపై అవగాహన అవసరం : కలెక్టర్


రాజకీయ పార్టీల నాయకులతో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : రాబోయే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తాము ఖర్చు చేయబోయే ఎన్నికల ఖర్చు విధి విధానాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు సూచించారు. గురువారం ఆయన కలెక్టరేట్లోని తన చాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో 6,7,8 ఓటర్ల క్లెయిమ్ ఫారాలకు సంబంధించి 5,415 పెండింగ్లో ఉన్నాయని, వాటిని సత్వరమే పరిష్కరించే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఓటర్ల జాబితాలో తొలగింపులు సాధ్యపడవని, కేవలం చేర్పులకు మాత్రమే అవకాశం ఉంటుందని ఆ లోపుగా అలాంటి తొలగింపులు ఏవైనా ఉంటే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. తొలుత అభ్యర్థుల ఎన్నికల ఖర్చు, పత్రికలు, టెలివిజన్, సోషల్ మీడియా, ఫ్లెక్సీలు, హోర్డింగులు, కరపత్రాలు, సినిమా వంటి మాధ్యమాల ద్వారా చేసే రాజకీయ ప్రచార ప్రకటనలు, చెల్లింపు వార్తలపై ఈఈఎం నోడల్ అధికారి భాస్కరరావు, ఎంసిఎంసి నోడల్ అధికారి ఎం వెంకటేశ్వర ప్రసాద్ పార్టీ ప్రతినిధులకు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు, వైసీపీ, బిజెపి, టిడిపి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ, సిపిఎం, బీఎస్పీ ప్రతినిధులు సిలార్ దాదా, పి గజేంద్రరావు, బి దాసు, వంశీకష్ణ, యశ్వంత్, బాషా, అబ్దుల్ మతీన్, కొడాలి శర్మ, ఎస్ బాలాజీ, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ దుర్గా కిషోర్ పాల్గొన్నారు.

(ఈవీఎం) గోదామును తనిఖీ చేసిన కలెక్టర్

గురువారం సాయంత్రం జిల్లా ఎన్నికల అధికారి పి. రాజాబాబు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నగరంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో గల ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం) గోదామును తనిఖీ చేశారు.



కుట్టుమిషన్ కేంద్రం ప్రారంభం

పెనమలూరు : యనమనకుదురు విఎల్ విజ్ఞాన్ కేంద్రంలో కుట్టుమిషన్, బ్యూటీషియన్ కేంద్రాన్ని ఐద్వా, మలాలా యూసుఫ్ జాయ్ ఉమెన్ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మహిళలు మగవారితో పాటు సమానంగా వద్ధి పొందాలని ఉద్దేశంతో ఈ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి షేక్ ఖాసిం, సిఐటియు నాయకులు త్రిమూర్తులు, మలాలా యూసుఫ్ జాయ్ ఉమెన్ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ అఫ్ అబ్దుల్ ఇలియాస్ హాలో, మహిళా సంఘం నాయకులు ఆయేషా, వలిమా తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నూతన కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలబెడతానని గన్నవరం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు హామీ ఇచ్చారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు గ్రామంలో నూతన ఎన్నికల కార్యాలయాన్ని యార్లగడ్డ వెంకట్రావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యవతకు ఉద్యోగ కల్పనలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని, టీడీపీ, బిజెపి, జనసేన ప్రభుత్వం ఏర్పడిన తరువాత గన్నవరానికి ఐటీ కంపెనీలు తీసుకువచ్చి నియోజకవర్గంలో వున్న నిరుద్యోగ యవతకు 50 వేల ఉద్యోగాలు కల్పించే దిశగా కషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రామవరప్పాడు తెలుగుదేశం పార్టీ నాయకులు కొల్లా ఆనంద్ ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ చెందిన 25 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. సుంకర కుటుంబరావు, అల్లాడ రాజేష్, బూరదా బాలయోగి, పలిశెట్టి రంగా, ఉప్పు రాములు, సుంకర రామకష్ణ, పఠాన్ కాలేషా, తదితరుల కు యార్లగడ్డ వెంకట్రావు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గ జనసేన సమన్వయకర్త చాలామలశెట్టి రమేష్, బీజేపీ ఇంచార్జ డాక్టర్ ఫణి, కొల్ల ఆనంద్, దొంతు చిన్న, గుజ్జర్లపూడి బాబురావు, మేడేపల్లి రమ పాల్గొన్నారు.


కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న యార్లగడ్డ వెంకట్రావు

భార్యను వేధిస్తున్న భర్తపై కేసు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలోని యాకమూరు గ్రామంలో భార్యను వేధిస్తున్న భర్తపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పి. విశ్వనాథ్ తెలిపారు. యాకమురుకు చెందిన షేక్ బషీరున్ని సాకు, కరీముల్లాకు 40 సంవత్సరాలు క్రితం వివాహం అయింది. కరీముల్లా ఆర్టీసీ డిపోలో డ్రైవర్గా పనిచేస్తున్నాడు. కొంతకాలంగా కరీముల్లా తన భార్య బషీరున్నిసాను మానసికంగా శారీరకంగా వేధిస్తున్నట్లుగా ఇచ్చిన ఫిర్యాదుపై గహహింస నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై విశ్వనాద్ తెలిపారు.


వినతిపత్రం అందిస్తున్న కొల్లు రవీంద్ర

ఇళ్లపట్టాల మోసంపై చర్యలు తీసుకోవాలని వినతి

ప్రజాశక్తి-కలక్టరేట్(కృష్ణా) : మచిలీపట్నం నియోజకవర్గంలో కొడుకును గెలిపించుకోవాలని తాపత్రయంలో పేర్ని నాని, పేద ప్రజలకు పనికి రాని పట్టాలు ఇచ్చి మోసం చేస్తున్నారని, వీటిపై విచారణ నిర్వహించి వెంటనే చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర గురువారం రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ ముకేష్ కుమార్ మినాను కలసి వివరాలు అందజేశారు. అనంతరం రవీంద్ర మాట్లాడుతూ రానున్న ఎఎన్నికలలో లబ్ది పొందాలని దురాలోచనతో పేర్ని కుటుంబం పేద ప్రజల జీవితాలతో ఆడుకుంటుందన్నారు. ఇళ్ల పట్టాల పేరుతో రెవెన్యూ అధికారుల ప్రమేయం లేకుండా వారి సంతకాలను ఫోర్జరీ చేసి పట్టాలు అందజేస్తున్నారన్నారు. ఎలక్షన్ కమిషన్ వారు తక్షణమే స్పందించి విచారణకు ఆదేశించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఫిర్యాదు చేసిన వారిలో నగర ప్రధాన కార్యదర్శి పిప్పళ్ల వెంకట కాంతారావు, ఆరవ డివిజన్ ఇంఛార్జి దిలీప్ కుమార్ లు ఉన్నారు.


సాయం అందిస్తున్న దృశ్యం

వృద్ధాశ్రమ నిర్మాణానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-చల్లపల్లి : స్థానిక నిమ్మలతోటలోని సీయోను వృద్ధాశ్రమం నూతన భవన నిర్మాణానికి చల్లపల్లి ఎస్ఐ సిహెచ్ . చినబాబు ఆశ్రమ స్లాబ్ నిర్మాణానికి రూ. 60,000 వేలు ఆర్థిక సహాయాన్ని గురువారం ఆశ్రమ నిర్వాహకులకు శీలం భాస్కరరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాత సత్యమూర్తి , ప్రదీప్ , అడపా రావు పాల్గొన్నారు. ఆశ్రమ నిర్మాణానికి ఆర్థిక సాయం అందించిన చినబాబును నిర్వాహకులు అభినందించారు.

గరికపాటి శ్రీనివాసరావుకు నివాళి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఫ్యాక్షన్ హత్యలతో అల్లడిల్లుతున్న వేకనూరు గ్రామంలో శాంతియుత వాతావరణం కోసం కృషిచేసిన వ్యక్తి కీర్తిశేషులు గరికపాటి శ్రీనివాసరావు అని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ కొనియాడారు. గురువారం వేకనూరు గ్రామంలో గరికపాటి శ్రీనివాసరావు 15వ వర్ధంతిని ఆయన కుమారులు గరికపాటి కార్తీక్ సాయి హరిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బుద్ధ ప్రసాద్ శ్రీనివాసరావు విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీనివాసరావు భౌతికంగా మన మధ్య లేకపోయినా అందరి మనసులలో ఉండిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్, మాజీ జడ్పిటిసి కొల్లూరి వెంకటేశ్వరరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, గాజుల మురళీకష్ణ, గాంధీ క్షేత్రం కమిటీ కార్యదర్శి మ తి శ్రీనివాసరావు, బండే రాఘవ పాల్గొన్నారు.


శ్రీనివాసరావు విగ్రహానికి పూలదండలు వేసి నివాళు లర్పిస్తున్న బుద్ధ ప్రసాద్, టిడిపి నాయకులు

మినుము పంట దిగుబడి అంచనా

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం రామానుజవర్తలపల్లి గ్రామ పరిధిలో రైతు పామర్తి ఆంజనేయులు పొలంలో గురువారం మినుములో పంట దిగుబడి అంచనా వేసినట్లు గూడూరు మండల వ్యవసాయ అధికారి జి వి శివప్రసాద్ తెలిపారు. బజాజ్ ఇన్సూరెన్స్ కంపెనీ గూడూరు మండల ప్రతినిధి అశోక్ ఆధ్వర్యంలో మినుము రకం ఎల్బిజి 752 లో ఒక ఎకరాకు గాను 4.5 క్వింటాల్ల బస్తాలు దిగుబడి అంచనా వేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రణాళికా విభాగం అధికారి అరుణ్, రైతులు కిరణ్ , నాగలక్ష్మి పాల్గొన్నారు.

జనసేన ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-అవనిగడ్డ : జనసేన పార్టీ 11 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పట్టణ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం అవనిగడ్డ కోర్టు సెంటర్ వద్ద ఉన్న జనసేన పార్టీ జెండా దిమ్మ వద్ద నియోజకవర్గ మండల పార్టీల నాయకుల సమక్షంలో పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా పార్టీ అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించి పానకం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు బాదర్ల లోలాక్షనాయుడు, పార్టీ రాష్ట్ర మత్స్యకార వికాస విభాగం కార్యదర్శి లంకె యుగంధర్ రావు, పార్టీ సీనియర్ నాయకులు బచ్చు వెంకట్ నాథ్, చెన్నగిరి సత్యనారాయణ, పార్టీ నియోజకవర్గ నాయకులు, అక్షయ డెవలపర్స్ అధినేత మాదివాడ వెంకటకష్ణ, విక్కు ర్తి రాంబాబు, టిడిపి నాయకులు యాసం చిట్టిబాబు, మోపిదేవి చల్లపల్లి మండల జనసేన పార్టీ నాయకులు తెలిపారు.


జెండా ఆవిష్కరించి అనంతరం చలివేంద్ర ప్రారంభించి పానకం అందజేస్తున్న నాయకులు

ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవా శిబిరం

ప్రజాశక్తి-పెడన : విద్యార్థి దశ నుంచి సేవా దక్పథం అలవర్చుకోవాలని నందిగామ ప్రధానోపాధ్యాయుడు డి వెంకటాచలం అన్నారు. గురువారం పట్టణంలోని విజయా నందా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు నందిగామ, పెనుమల్లి గ్రామాల్లో సేవా శిబిరాన్ని నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ఇంచార్జ్ కె.వి రమణ రావు మాట్లాడుతూ ఈ గ్రామాల్లో బాలలు, మహిళలకు విద్యా ,వైద్య రంగాల్లో ఉపయోగపడే పలు సర్వేలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ ప్రిన్సిపల్ ఏ నాగమల్లేశ్వరరావు, ఎన్ఎస్ఎస్-2 ఇంచార్జ్ అబ్దుల్ బషీర్, అధ్యాపకులు కే సుభాషిణి, చంద్రశేఖర్ ,పెనుమల్లి ప్రధానోపాధ్యాయులు జీవీ విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు : జెసి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో రహదారి ప్రమాదాలను గణనీయంగా తగ్గించేలా ప్రణాళిక బద్ధమైన చర్యలు తీసుకోవాలని, జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ సూచించారు. జాయింట్ కలెక్టర్ ఛాంబర్లో గురువారం నిర్వహించిన రహదారి భద్రతా సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న రహదారి ప్రమాదాలను తగ్గించి, ఇకపై ఏ ఒక్కరు రహదారి ప్రమాదాల బారినపడి మరణించడం గాని, క్షతగాత్రులు అవ్వడం గాని జరగకూడదని, రహదారి ప్రమాద రహిత జిల్లాగా కష్ణా జిల్లాను మార్చాలన్నారు. ప్రమాదాలు జరిగే ప్రతి రహదారిని గుర్తించి అక్కడ తగిన హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి వెంకటేశ్వరరావు , రవాణా శాఖ కమిషనర్ ఎం.పురేంద్ర , ఇతర అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జెసి

ఎన్నికల కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: విజయవాడ తూర్పు నియోజకవర్గం నుండి టిడిపి అభ్యర్థిగా గద్దె రామమోహన్ 40 వేల మెజారిటీతో గెలవబోతున్నాడని మాజీ శాసన మండలి సభ్యులు, ఉత్తరాంధ్ర టిడిపి



అధ్యక్షులు బుద్దా వెంకన్న అన్నారు. గురువారం అశోక్‌నగర్‌లో తూర్పు నియోజకవర్గ టిడిపి ఎన్నికల కార్యాలయం ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా బుద్దా వెంకన్న మాట్లాడుతూ గద్దె రామమోహన్ గత 30 ఏళ్ల నుండి రాజకీయాలలో ఉన్నారని, ఆయనకు తెలిసింది సేవ చేయడమేనని అన్నారు. అజాత శత్రువుగా ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కేశినేని శివనాథ్, రాష్ట్ర కార్యదర్శి కె.నాగుల్‌మీరా, జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ తనిఖీలు

ప్రజాశక్తి-వీరులపాడు: జుజ్జూరులో విద్యుత్ శాఖ అధికారులు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు మొత్తం 35 బృందాలుగా ఏర్పడి 2,757 సర్వీస్‌లను తనిఖీ నిర్వహించారు. 219 మందిపై అధికలోడు వినియోగిస్తున్నారని కేసు నమోదు చేశారు. అపరాధ రుసుము రూ.6.40 లక్షలు వసూలు చేశారు. వినియోగదారులు ఎవరైనా అధికలోడు వినియోగిస్తే విద్యుత్ శాఖ అధికారుల అనుమతి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయవాడ జీటి శ్రీనివాసరావు, విజిలెన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, మైలవరం ఏడి సుధాకర్, జగ్గయ్యపేట ఏడి శ్రీనివాసరావు, ఇబ్రహీంపట్నం ఏడి కొండలరావు పాల్గొన్నారు.

సైన్స్ పోటీల్లో 'నాగార్జున' ప్రతిభ

ప్రజాశక్తి-తిరువూరు: క్వెస్ట్ మాథెమాటిక్స్ క్వెస్ట్ సైన్స్ మోమెంటో పోటీలలో తమ విద్యార్థులు విజయకేతనం ఎగరేసినట్లు తిరువూరు



నాగార్జున స్కూల్ ప్రిన్సిపల్ కె.నరసింహారావు తెలిపారు. తమ పాఠశాలలో నిర్వహించిన ఈ పోటీలలో వివిధ తరగతులకు చెందిన విద్యార్థులు పాల్గొని విజయాన్ని సాధించారని చెప్పారు. విజేతలకు ప్రశంసాపత్రాలను క్వెస్ట్ మాథెమాటిక్స్ క్వెస్ట్ సైన్స్ వారు అందజేశారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు కరస్పాండెంట్ నాగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ ఆర్.సురేష్, నాగార్జున కళాశాల కె.శేషగిరిరావు, డైరెక్టర్లు డి.హనుమంతురావు, టి.సూరిబాబు అభినందించారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని ముక్త్యాల గ్రామంలోని పెద్ద బజారునకు చెందిన బీమా లక్ష్మి ఇంట్లో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ జరగడంతో ఇంటిలోని సామాగ్రి పూర్తిగా కాలిపోయింది. దీంతో టిడిపి నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరాం చిన్నబాబు రూ. 20 వేలు గురువారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు కంబాల రవి, పాతలోతు నాగేశ్వరరావు, మొగల్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి మైలవరం: అనారోగ్యంతో బాధపడుతున్న మైలవరానికి చెందిన రాణికి మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ వారు గురువారం మూడు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షురాలు కోయ సుధా మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న వారికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. దాతల సహకారంతో ప్రతినెల నీత్యవసర సరుకులు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సాగా వెంకటేశ్వరరావు, వహీద్ ఉన్నిసా, దారా మాధవి పాల్గొన్నారు.

శాంసంగ్ గెలాక్సీ ఫోన్లు విడుదల

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: శాంసంగ్ గెలాక్సీ ఏ55, గెలాక్సీ ఏ35 స్మార్ట్‌ఫోన్లను మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు శాంసంగ్ షోరూమ్ ఇన్‌ఛార్జి కె. పరశురామ్ ఒక ప్రకటనలో తెలిపారు. నూతన ఏ సిరీస్ మొబైల్ పరికరాలు గొరిల్లా గ్లాస్ విక్టస్ ప్లస్ రక్షణ, ఏఐ ద్వారా మెరుగుపరచబడిన కెమేరా ఫీచర్లు ఉంటాయని తెలిపారు. అనేక ఒత్త ఫీచర్లతో పాటు ట్యాంపర్, రెసిస్టెంట్ సెక్యూరిటీ సొల్యూషన్, శాంసంగ్ నాక్స్ వాల్ట్‌తో సహా ఎన్నో అద్భుతమైన ఫీచర్లు ఉన్నాయని, ముఖ్యంగా యువతను ఆకట్టుకునే విధంగా వీటిని రూపొందించారని తెలిపారు.

గంపలగూడెంలో...



నందిగామలో...



వత్సవాయిలో...



కేంద్రం వైఖరిపై కార్మిక, రైతు సంఘాల నిరసన

ఢిల్లీలో జరుగుతున్న రైతాంగ ఉద్యమానికి మద్దతుగా, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తోన్న కర్షక, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ గురువారం ఎన్‌టిఆర్ జిల్లాలోని పలు మండలాల్లో ధర్నాలు నిర్వహించారు. రైతు వ్యతిరేక చట్టాల దిష్టిబొమ్మను దహనం చేశారు. పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని నినాదాలు చేశారు.

ప్రజాశక్తి-ఎ.కొండూరు: రైతు సంఘం, కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో ఎ.కొండూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి పివి ఆంజనేయులు, కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు మాట్లాడుతూ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలన్నారు. పంటలకు కనీస మద్దతు ధరల చట్టం చేయాలన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్ల బిగింపును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఉరితాడుగా మారనున్న నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆళ్ల అమ్మిరెడ్డి, సోమ యోహాను, పానెం ఆనందరావు, చెరుకు వీరారెడ్డి, ఎస్ సోములు తదితరులు పాల్గొన్నారు. **రెడ్డిగూడెం:** రెడ్డిగూడెం మండలం కేంద్రంలో రైతు వ్యతిరేక చట్టాల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం.మాధవరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఉయ్యూరు కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడవర్తి వెంకటేశ్వరరావు, అప్పిరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. **వత్సవాయి:** వత్సవాయి మండల కేంద్రం గాంధీ పార్క్ సెంటర్‌లో నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు సిహెచ్ హనుమంతరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు టి రమేష్, సిఐటియు మండల కార్యదర్శి బి.రాము, రాయల సుదర్శన, పెంటి వెంకయ్య, కెవిపిఎస్ నాయకులు భూతపల్లి బిక్షం, కూరపాటి వెంకటి, నాయకులు దేవయ్య, ప్రసాదు, కౌలు రైతులు వెంకటరత్నం, రైతు సంఘం నాయకులు జి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. **విస్సన్నపేట:** విస్సన్నపేట గాంధీ బొమ్మ సెంటర్లో ఢిల్లీలో రైతులు చేస్తున్న ఆందోళనకు మద్దతుగా గతంలో కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు హరినాథ్, సిఐటియు మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు, మహిళా సంఘం నాయకురాలు ధనలక్ష్మి, సిఐటియు నాయకులు నక్క చిట్టిబాబు, న్యూ డెమోక్రసీ నాయకులు రత్నాచారి తదితరులు పాల్గొన్నారు. **గంపలగూడెం:** స్థానిక గాంధీ సెంటర్లో కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా రైతు సంఘం కార్యదర్శి మద్దిరెడ్డి వెంకట్ రెడ్డి, పండ్ల తోట అధ్యక్షుడు చెరుకు వీరారెడ్డి, కౌలు రైతు సంఘం అధ్యక్షుడు గువ్వల సీతారామిరెడ్డి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లవరపు కుటుంబరావు పాల్గొన్నారు. **తిరువూరు:** అఖిలపక్ష రైతు సంఘాలు, సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీల ఆధ్వర్యంలో తిరువూరు బోసుబొమ్మ సెంటర్లో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘాల నాయకులు ఉప్పల పాటి లక్ష్మీ దాసు, బొడ్డు ప్రకాశరావు, గుళ్లపల్లి వెంక టరత్నం, సాంబారు వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు ఎస్వీ భద్రం, పంతంగి శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు ఎం.ఉదయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లెపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** మండలంలోని స్టేట్ మహమ్మద్‌పేట గ్రామంలో రైతు, కౌలు రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జగ్గయ్యపేట వెళ్లే రోడ్డుపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కోటా కృష్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి దంతాల వెంకటేశ్వర్లు, రైతు సంఘం డివిజన్ నాయకులు కాకపోయినా లింగారావు, సిఐటియు నాయకులు ఎస్ రామనాథం, గౌస్‌మియా పాల్గొన్నారు. **నందిగామ:** నందిగామ గాంధీ సెంటర్లో రైతు, కార్మిక సంఘాల నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి చుండూరు సుబ్బారావు, సిఐటియు జిల్లా కార్యదర్శి కే గోపాల్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సయ్యద్ ఖాసిం, అంజి, చామంతి, కర్రీ వెంకటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు పెర్నా రమణ, యర్ర శ్రీనివాసరావు, మన్నేపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విస్సన్నపేటలో...



జగ్గయ్యపేటలో...



టిడిపి నేత ఇంటిపై రాళ్ల దాడి చేశారంటూ ఆందోళన



ధర్నా చేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో వైసిపి కార్యకర్తలు బుధవారం రాత్రి గ్రామానికి చెందిన టిడిపి మైనార్టీ నాయకులు షేక్ జాన్ బాషా ఇంటిపై రాళ్లతో దాడి చేసినట్లు టిడిపి నాయకులు ఆరోపించారు. వైసిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామంలో వైసిపి నాయకులు డీజేతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి, వైసిపికి చెందిన కొంతమంది గొడవలకు దిగారు. ఈ క్రమంలో టిడిపికి చెందిన మైనార్టీ నాయకులు షేక్ జాన్ బాషా ఇంటిపై రాళ్లతో దాడి చేశారు. దీంతో తమకు న్యాయం చేయాలని కోరుతూ గురువారం జగ్గయ్యపేట వెళ్లే రోడ్డుపై టిడిపి నాయకులు, కార్యకర్తలు బైఠాయించి న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. ఈ సంఘటనపై ఒకరిపై ఒకరు చిల్లకల్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు. ఇరు పార్టీలకు చెందిన ఆరుగురిపై బైండోవర్ కేసులు నమోదు చేసి గ్రామంలో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు.

ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ ప్రారంభం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: విజయవాడ రూరల్ ఎనికెపాడు గ్రామంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ ప్రారంభోత్సవం మండల పరిషత్ ఎలిమెంటరీ పాఠశాలలో ప్రారంభించారని ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కొల్లేటి రమేష్ తెలిపారు. ఈ స్పెషల్ క్యాంపులో ముఖ్యంగా విద్య, వైద్యం, పరిసరాల పరిశుభ్రత, ఎన్నికలు, న్యాయం, ప్లాంటేషన్ మొదలగు అవగాహన కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె భాగ్యలక్ష్మి ప్రారంభించి మాట్లాడుతూ ఎన్ఎస్-ఎస్ స్పెషల్ క్యాంపులు సమాజానికి తమ వంతు కృషి చేయడానికి ఇది చక్కటి అవకాశం అని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా తమ పరిసరాలను ఉంచుకోవడానికి ప్రజలు బాధ్యతతో మెలగడానికి ఎన్ఎస్ఎస్ క్యాంపులు చక్కగా ఉపయోగపడతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఎలిమెంటరీ స్కూల్ హెడ్మాస్టర్ వెంకట సూర్య సత్యవాణి, సర్పంచ్ పూర్ణచంద్రరావు, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





16 ట్రాన్స్‌ఫార్మర్లు ప్రారంభం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని బలుసుపాడు రోడ్డు టిడ్కో గహ సముదాయాల వద్ద 16 నూతన ట్రాన్స్ ఫారాలను బుధవారం రాత్రి ఎమ్మెల్యే సామినేని ఉదయభాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ 45 రోజుల్లో ఎలక్ట్రికల్ అధికారులు విద్యుదీకరణ పనులు చేపట్టి లైట్లు వెలిగించినందుకు వారిని అభినందించారు. రూ.13 కోట్లతో 33/11 కేవీ సబ్ స్టేషన్, 160 కేవి ట్రాన్స్ ఫారాలు, విద్యుత్ స్తంభాలు, స్ట్రీట్ లైట్స్, ఇంటింటికి కరెంటు మీటర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

ఆర్ఒ ప్లాంట్, డొంక రోడ్డు ప్రారంభం

రావిరాల గ్రామంలో రాంకో సిమెంట్స్ వారి సిఎస్ఆర్ నిధులతో ఎస్‌సి కాలనీలో ఆర్ఒ ప్లాంట్, మూడు కిలోమీటర్లు డొంక రోడ్డును రాంకో ప్రతినిధులతో కలిసి గురువారం ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, యువ నాయకులు సామినేని వెంకటకృష్ణప్రసాద్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాంకో వారు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నారని చెప్పారు.

రైతుల సమస్యల పరిష్కారంలో కేంద్రం విఫలం

● రైతుల ప్రయోజనాలు కాపాడాలని పలుచోట్ల ధర్నాలు



ఉయ్యూరులో మాట్లాడుతున్న ఎం.హరిబాబు

ప్రజాశక్తి-ఉయ్యూరు : దేశంలో రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మిక సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందాయని కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం హరిబాబు అన్నారు. గురువారం ఉయ్యూరు సెంటర్లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ రైతులు పండిస్తున్న పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెనకబడి ఉన్నాయని ఆరోపించారు. దేశంలో వ్యవసాయ కార్మికులు ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించాలని అన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం అన్ని పంటలకు సి 2 ప్లస్ 50 శాతం ప్రకారం మద్దతు ధరల చట్టం అమలు చేసి రైతుల రుణమాఫీ చేయాలన్నారు.కేరళ తరహాలో రుణ ఉపశమన చట్టం చేయాలని, నాలుగు లేబర్ కోడ్ లు వెంటనే రద్దు చేయాలని, కనీస వేతనం నెలకి 26000 ఇవ్వాలని, ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్లో 2 లక్షల కోట్లు కేటాయించి 200 రోజులు పని దినాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు కే శివ నాగేంద్రరావు, ఐద్వా జిల్లా కార్యదర్శి వీరమాచినేని జ్యోతి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి పవన్ కుమార్ ఐద్వా జిల్లా నాయకులు బి కీర్తి ఎం నాగమణి కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి గోపాల్ రైతు సంఘం నాయకులు అన్నే సుబ్బారావు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి .రాజేష్ సిఐటియు సీనియర్ నాయకులు రత్నం భాస్కరరావు తెలుగు రైతు సంఘం నాయకులు కాకాని శ్రీను కోగంటి కోటయ్య ఆటో వర్కర్స్ యూనియన్ పెద ఓగిరాల ప్రెసిడెంట్ తిరువీధుల రమేష్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి కలక్టరేట్(కృష్ణా)** : రైతులు పండించిన పంటలకు కేంద్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ గురువారం సిఐటియు, ఏఐటియుసి, ఏఐఎఫ్టియు (న్యు) ఆధ్వర్యంలో గురువారం స్థానిక రేవతి సెంటర్ లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ రైతుల పండించిన పంటలకు కనీస గిట్టుబాటు ధర, రుణమాఫీ తదితర డిమాండ్లు పరిష్కరించే విధంగా కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని రైతుల నడివిరిచేలా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసు కుంటున్న చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొడాలి శర్మ,సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ జయరావు,కే రాజారావు, ఎండి యూనస్, డి సత్యనారాయణ, ఈడే రామారావు పి నాగయ్య, ఎన్ఎస్. నారాయణ,సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు మోదుమూడి రామారావు, ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి లింగం పిలిఫ్, సిపిఐ పట్టణ కార్యదర్శి ఒంటి పులి లక్ష్మణరావు మున్సిపల్ వర్కర్ యూనియన్ కార్యనిర్వాహక కార్యదర్శి ఎర్రం శెట్టి ఈశ్వరరావు, కష్ణాజిల్లా మహిళా సమాఖ్య సహాయ కార్యదర్శి ఒ డుగు రత్నకుమారి ,బందరు సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఒ డుగు చైతన్య కుమార్, భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకుడు తురక లక్ష్మణరావు, ఏఐఎ ఫ్టియు న్యూ జిల్లా నాయకులు వెంకట్రావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మతిన్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి** : చల్లపల్లి తాసిల్దార్ కార్యాలయం ఎదుట గురువారం వామపక్ష నేతలు నిరసన వ్యక్తం చేశారు. అఖిలపక్ష రైతు సంఘాల సమన్వయ సమితి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు వాకా రామచంద్రరావు మండల నాయకులు మహమ్మద్ కరీముల్లా, మేడంకి వెంకటేశ్వరరావు, గోళ్ళ సాంబశివరావు, పెయింటర్ బాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీర్ రిజ్వాన్, నాయకులు కొండవీటి భాస్కరరావు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఇంచార్జ డిప్యూటీ తహసీల్దార్ శారదకు అందించారు. **ప్రజాశక్తి-పెడన** : రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా సమగ్ర పంటలకు భీమా ఇవ్వాలని జిల్లా రైతు సంఘ కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో 540 రైతు సంఘాలతో కూడిన కిసాన్ సంయుక్త, కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాకు సంఘీభావంగా స్థానిక తోటమాలలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ దేశంలోని 70 శాతం కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు ఉన్నారన్నారు. రెండేళు గా రైతంగానికి కేంద్ర ప్రభుత్వం లిఖిత పూర్వకంగా రాసి ఇచ్చిన హామీలను నేటికీ అమలు పరచలేదని ఆయన దుయ్య బట్టారు. సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి పంచల నరసింహారావు పాల్గొన్నారు. రైతు సంఘాల సమన్వయ కమిటీ, కార్మిక సంఘాల ఐక్యవేదిక కమిటీల నాయకులు సంఘీభావం తెలిపారు. **ప్రజాశక్తి, గుడివాడ రూరల్** : పండించిన పంటకు కేంద్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని సిపిఎం కార్యదర్శి ఆర్సిపి రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేపట్టారు. రైతుల పండించిన పంటలకు కనీస గిట్టుబాటు ధర, రుణమాఫీ తదితర డిమాండ్లు పరిష్కరించే విధంగా కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి టి లక్ష్మణరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వడ్డాది రాజేష్, పిసిసి సభ్యుడు పోతురాజు యాదవ్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు బండి శ్రీను, మహిళా నాయకులు పి రజిని, అరుణ, జీఎన్ఎస్ కుమారి, ఆర్.కొండ, నాగరాజు మొహిద్దిన్ భాష, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి** : సంయుక్త కిసాన్ మోర్చా, ట్రేడ్ యూనియన్ల సంయుక్త పిలుపుమేరకు ఢిల్లీలోని రామ్ లీలా మైదాన్ లో జరిగే భారీ బహిరంగ సభకు సంఘీభావంగా బంటుమిల్లి మండల సెంటర్లో ధర్నాను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం కష్ణా జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, బంటుమిల్లి మండల రైతు సంఘం కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్, వ్యవసాయ కార్మిక సంఘం నాగిశెట్టి కష్ణమూర్తి, రైతులు నాగిశెట్టి వెంకన్న బాబు, గౌరిశెట్టి నారాయణరావు, వంగల రాజా, పొదిలి వెంకన్న బొడ్డు నాగరాజు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు** : అఖిలపక్ష రైతు సంఘాల సమన్వయ సమితి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కంకిపాడు తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు మాట్లాడుతూ స్వామినాథన్ కమిటీ సిఫారసు ప్రకారం అన్ని పంటలకు మద్దతు ధరల చట్టం చేయాలని, కేరళ తరహాలో రుణ ఉపశమన చట్టం చేయాలని, విశాఖ ఉక్కు ప్రైవేటు కారణ ఆపాలి అని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు వి శివశంకరరావు, పి దుర్గాప్రసాద్, కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి వి మరియుదాసు, జే యుగంధర్ తదితరులు పాల్గొన్నారు. **పామర్రు:** రాబోయే ఎన్నికల్లో రైతులు, కార్మికులు, బిజెపిని, దానికి మద్దతు ఇస్తున్న పార్టీలను ఓడించాలని కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు శీలం నారాయ ణరావు పిలుపు నిచ్చారు. రైతుల పట్ల కేంద్రం ప్రభుత్వ తీరుకు నిరసనగా పామర్రులో గురువారం ఆందోళన నిర్వహించారు.సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఓ గంగాధర్, బిఎస్పి నాయకులు బిఆర్ ప్రసాద్, ముళ్ళపూడి విల్సన్. కే నాగభూషణం.ఇంటి రాజు. ఎన్ లక్ష్మణ్. మద్దుల బసవయ్య. యం మురహరి రెడ్డి. భాను ప్రకాష్.కాంగ్రెస్ పార్టీ నాయకులు సుబ్బారావు. రైతు కార్మిక కౌలు రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు** తోట్లవ ల్లూరు ప్రధాన సెంటర్లో సిపిఎం నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో సేలం ప్రకాష్ రావు, జుజ్వరపు యోసేపు, శ్రీమన్నారాయణ, పూర్ణయ్య, శ్రీనివాసు, ఈడుపుగంటి డేవిడ్ తదితరులు నిరసనలో పాల్గొన్నారు.



బంటుమిల్లిలో..



చల్లపల్లిలో...



గుడివాడలో...



తోట్లవల్లూరులో..



పామర్రులో...



కంకిపాడులో...



పెడనలో...

సిఎఎను వెనక్కి తీసుకోవాలని ఆందోళన

పెనమలూరు : పౌర సత్య సవరణ చట్టం బిల్లు వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరుతూ తాడిగడప మున్సిపల్ పరిధిలో యలమలకుదురు లాకుల సెంటర్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో గురువారం నిరసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెనమలూరు మండల సిపిఎం కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, తాడిగడప పట్టణ సిపిఎం నాయకులు ఎస్కే కాసిం, తాడిగడప పట్టణ సిపిఎం నాయకులు ఎస్కే మస్తాన్వలి, మత్స్యకార సంఘం తాడిగడప పట్టణ నాయకులు వాటపల్లి శ్రీరాములు, సిపిఎం తాడిగడప పట్టణ నాయకులు మేకా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ఉద్యోగాలకు 8 మంది ఎంపిక

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : అమరరాజా, ఎనర్జీ అండ్ మొబిలిటీ లిమిటెడ్ వారు ఈ నెల14వ తేదీన గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ లో సివిల్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్, మెకానికల్ విభాగాల విద్యార్థులకు నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో ఎనిమిది మంది విద్యార్థులు రూ.2.63 లక్షల వార్షిక ఆదాయంతో ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఎన్.రాజశేఖర్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులలో ఎలక్ట్రికల్ విభాగం నుండి నలుగురు, సివిల్ విభాగం నుండి ఇద్దరు, మెకానికల్ నుండి ఇద్దరు విద్యార్థులు ఉన్నారన్నారు. ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎమ్.వినయ్‌ను, ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను యాజమాన్య సభ్యులు చైర్మన్ డాక్టర్ నాగేశ్వరావు వల్లూరిపల్లి, సెక్రటరీఅండ్ కరస్పాండెంట్ సత్యనారాయణరావు వల్లూరుపల్లి, కో-సెక్రెటరీ, కరస్పాండెంట్ వల్లూరిపల్లి రామకష్ణ , ఎగ్జిక్యూటివ్ మెంటార్ ఎన్ ఎస్ ఎస్ వి రామాంజనేయులు, అకాడమిక్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ జి వి వి సత్యనారాయణలు అభినందనలు తెలిపారు.



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

దేవదానంకు డాక్టరేట్ అందజేత

ప్రజాశక్తి-చల్లపల్లి : మండల కేంద్రం లో సిబిసిఎన్‌సి చర్చి సంఘ కాపరి గా పనిచేస్తున్న పెరికే దేవదానం గౌరవ డాక్టరేట్ అవార్డు అందు కున్నారు. గత 45 సంవత్స రాలుగా చల్లపల్లి, మంగళా పురం, లంకపల్లి,పాగోలు గ్రామాలలో బాప్టిస్ట్ చర్చి తరుపున సంఘ కాపరిగా పనిచేసినందుకు గుర్తింపుగా డాక్టరేట్ అవార్డు లభించినట్లు ఆయన తెలిపారు. ఈనెల తొమ్మిదో తేదీన ఉయ్యూరు లో జరిగిన సి.బి.ఎం.మిషన్ 150 వసంతాల కతజ్ఞత పండుగల సందర్భముగా సిరంపూర్ యూనివర్సిటీ వారిచే గౌరవ డాక్టరేట్ అవార్డును పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు .ఈ సందర్భంగా గురువారం చల్లపల్లిలోని సంఘ కాపరులు లు, సంఘవిశ్వాసులు పాస్టర్ దేవదానంను శాలువాలతో సత్కరించారు.



'సెంట్రల్'లో సిపిఎంను గెలిపించండి

(మొదటి పేజీ తరువాయి)

ద్రోహం చేసిన బిజెపితో జతకట్టి ప్రజలకు ఏం సమాధానం చెప్పుకుంటారని ప్రశ్నించారు. సిఎఎను తమ పార్టీ మొదటి నుండీ వ్యతిరేకిస్తోందన్నారు. దీనిని ఉపసంహరించేంతవరకు పోరాటం సాగిస్తామన్నారు. తమ రాష్ట్రంలో సిఎఎను అమలు చేసేది లేదని కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ ప్రకటించారని గుర్తుచేశారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ఆ విధమైన ప్రకటన ఎందుకు చేయడంలేదని ప్రశ్నించారు. పరోక్షంగా బిజెపితో కుమ్మక్కైనట్లు ప్రజలు అనుమానించాల్సి వస్తుందన్నారు. ఈ అంశంపై వైసిపి ప్రభుత్వంతోపాటు టిడిపి, జనసేన పార్టీలు తమ వైఖరిని వెల్లడించాలని డిమాండ్ చేశారు. రాజధాని నిర్మాణం అటకెక్కిందని, నిధులు గాలిలో కలిసిపోయాయని అన్నారు. బిజెపితో పొత్తు పెట్టుకున్న టిడిపి, జనసేన పార్టీలు ప్రత్యేక హోదా గురించి ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ విజయవాడ నగరాభివద్ధి ఆమడ దూరంలో ఉందన్నారు. కమ్యూనిస్టుల పాలనలో చేసిన అభివద్ధి మినహా, ఆ తర్వాత చేసింది ఏమీ లేదన్నారు. సింగ్‌నగర్ ఫ్లైఓవర్, మాకినేని బసవపున్నయ్య స్టేడియం, ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం, షాపింగ్ కాంప్లెక్స్, ఎన్టీఆర్ కాంప్లెక్స్, విహెచ్‌ఆర్ కాంప్లెక్స్ వంటి నిర్మాణాలు జరిగింది వామపక్షాల హయాంలోనేనని గుర్తుచేశారు. కొండలపైకి మంచినీరు అందించినా, దోమలు లేకుండా ప్రజలకు రక్షణ కల్పించినా, నామ మాత్రపు ధరకే ఇళ్ల పట్టాలు ఇప్పించినా, ట్రాఫిక్ సమస్య లేకుండా రోడ్లు వేయించినా కమ్యూనిస్టుల హయాంలోనే జరిగిందన్నారు. నేడు వైసిపి, టిడిపిల పాలనలో కొత్తగా అభివద్ధి చేసిందేమీలేదన్నారు. దీనిపై బహిరంగ చర్చకు తమ పార్టీ సిద్ధమన్నారు. అసంపూర్తిగా ఉన్న పనులను కూడా పూర్తి చేయలేని అసమర్థులుగా విజయవాడ ప్రజా ప్రతినిధులు మిగిలిపోయారని పేర్కొన్నారు. గుణదల ఫ్లైఓవర్ నిర్మాణం 15ఏళ్లయినా పూర్తి కాలేదన్నారు. నగరానికి ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాలేదన్నారు. కార్మికులకు జీవనాధారంగా ఉన్న ఆటోనగర్‌ను నిర్వీర్యం చేశారని విమర్శించారు. ఖాళీ స్థలాలను కబ్జా చేసుకుంటూ కోట్లు గడిస్తున్న, అక్రమ సంపాదనకు పదవులను వాడుకునే నేతలకు, పార్టీలకు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి పోరాడే సిపిఎం అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మీడియా సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కె.శ్రీదేవి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బోయి సత్యబాబు, జిల్లా కమిటీ సభ్యులు కె.దుర్గారావు పాల్గొన్నారు.

టిడిపిలో అసంతృప్తి సెగలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రచారం జరుగుతోంది.

విజయవాడ పార్లమెంట్ అభ్యర్థిపై రాని స్పష్టత ఖరారు కానీ మైలవరం, విజయవాడ పశ్చిమ

విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి ఎంపికపై టిడిపిలో ఇంకా స్పష్టత రాలేదు. పొత్తులో భాగంగా ఈ సీటును బిజెపి కేటాయిస్తారా లేక టిడిపినే రంగంలోకి దిగుతుందా అనేది తేలలేదు. ఎంపి కేశినేని నాని సోదరుడు చిన్నీ ఇప్పటికే టిడిపి అభ్యర్థిగా ప్రచారం చేసుకుంటున్నారు. ఇప్పటికే ఆయన టిడిపి అధినేత చంద్రబాబు, ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్, జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్‌లను కలిశారు. అయితే వారి నుంచి ఎలాంటి హామీగానీ, స్పష్టతగానీ రాకపోవడంతో ఆయన గందరగోళంలో ఉన్నట్లు టిడిపి శ్రేణులు చర్చించుకుంటున్నాయి. మరోవైపు విజయవాడ పశ్చిమ స్థానం జనసేనకు కేటాయిస్తారనే ప్రచారం జరుగుతోంది. ఆ పార్టీ నుండి పోతిన వెంకట మహేష్ ఇప్పటికే ప్రచారం చేసుకుంటున్నారు. అయితే ఈ సీటును పొత్తులో భాగంగా బిజెపి కూడా అడుగుతున్నట్లు తెలిసింది. బిజెపికి కేటాయిస్తే పోతిన పరిస్థితి కూడా గందరగోళంలో పడుతుంది. ఎన్‌టిఆర్ జిల్లాలో ఇప్పటికే విజయవాడ తూర్పుకు సిట్టింగ్ ఎంఎల్‌ఎ గద్దె రామ్మోహన్‌రావు, సెంట్రల్‌కు మాజీ ఎంఎల్‌ఎ బొండా ఉమా, జగ్గయ్యపేటకు మాజీ ఎంఎల్‌ఎ శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, తిరువూరుకు కొలికిపూడి శ్రీనివాసరావు, నందిగామకు మాజీ ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్యను ఖరారు చేసిన విషయం తెలిసిందే. ఇంకా మైలవరం, విజయవాడ పశ్చిమ నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది.

ఆందోళనలో పలువురు నేతలు

రెండు జిల్లాల్లోని పలువురు నేతలు తమకు టికెట్ వస్తుందో రాదోననే ఆందోళనలో ఉన్నారు. వీరిలో మాజీ ఉప సభాపతి, అవనిగడ్డ మాజీ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్, మాజీ మంత్రి, మైలవరం మాజీ శాసనసభ్యులు దేవినేని ఉమామహేశ్వరరావు కూడా ఉన్నారు. మైలవరం టికెట్‌పై ఇటీవల వైసిపి నుండి టిడిపిలో చేరిన సిట్టింగ్ ఎంఎల్‌ఎ వసంత కృష్ణప్రసాద్‌తోపాటు దేవినేని ఉమా, టిడిపి నేత బొమ్మసాని సుబ్బారావు ఆశలు పెట్టుకున్నారు. అవనిగడ్డ టికెట్ కోసం మండలి బుద్ధప్రసాద్ గట్టిగా పట్టుబడుతున్నారు. బుద్ధప్రసాద్‌కు అవనిగడ్డ సీటు కేటాయించకపోతే సహకరించబోమని టిడిపి నియోజకవర్గ నేతలు హెచ్చరిస్తున్నారు. కృష్ణాజిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థానాలకుగాను ఐదు స్థానాలకు టిడిపి అధిష్టానం అభ్యర్థులను ఇప్పటికే ఖరారు చేసింది. మచిలీపట్నంనకు కొల్లు రవీంద్ర, పెడననకు కాగిత కృష్ణప్రసాద్, గుడివాడకు వెనిగండ్ల రాము, గన్నవరంనకు యార్లగడ్డ వెంకట్రావు, పామర్రుకు వర్ల కుమార్‌రాజాలను ప్రకటించింది. పొత్తులో భాగంగా బందరు పార్లమెంట్, అవనిగడ్డ అసెంబ్లీ స్థానాలను జనసేనకు కేటాయించినట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో టికెట్ వస్తుందో రాదోననే ఆందోళనలో బుద్ధ ప్రసాద్ ఉన్నారు.

బహిరంగ ప్రకటన

ఆంధ్రప్రదేశ్, కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, ఆరుగొలను గ్రామం, సర్వే నెంబర్లు 360/1, 360/2, 360/3, 360/4, 361/1, 361/2, 362/1, 362/2 అండ్ 362/3 నందు ఇథనాల్ ప్లాంటు (ప్రతిరోజు 200 కిలో లీటర్లు) మరియు పవర్ ప్లాంటును (6.0 మెగావాట్లు) స్థాపన నిమిత్తమై పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం న్యూఢిల్లీ వారు శ్రీ హనుమాన్ బయో ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు పర్యావరణము అనుమతి జారీ చేయబడినది. సదరు పర్యావరణ అనుమతి మంత్రిత్వశాఖ గుర్తింపు సంఖ్య EC22A022AP115632 మరియు లేఖ నెం. J-11011/414/2022-IA-II(I) తేది : 02 నవంబర్, 2022 ద్వారా జారీ చేయబడినది. అనుమతి యొక్క లేఖ నకలు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వద్ద లభ్యమగును మరియు పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం న్యూఢిల్లీ వెబ్‌సైట్ http:envfor.nic.in వద్ద కూడా చూడవచ్చును.

శ్రీ హనుమాన్ బయో ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్, 3/100, ఆరుగొలను గ్రామం, బాపులపాడు మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్.

CHANGE OF NAME

I, **Chirumamilla Lakshmi Thulasi,** R/o: H.No:3-79 Arlapadu (village) Gampalagudem (MD), NTR Dist. AP. have changed my name as **CHIRUMAMILLA LAKSHMI TULASAMMA,** W/o **Ramalingaiah (New name) for all purposes.**

పాస్ పోర్టు పోయినది

కృష్ణాజిల్లా, ఉంగుటూరు మండలం పెద అవుటపల్లి గ్రామానికి చెందిన యలమంచిలి పవన్ కుమార్ తండ్రి గాంధీ కి చెందిన ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెంబర్ **T.3249842** పాస్ పోర్ట్ ఒరిజినల్ కాపీ జిరాక్స్ నిమిత్తం బైకులో పెట్టుకొని 7/3/24న మా గ్రామం అయిన పెద ఆవుటపల్లి నుండి ఆత్కూరు వెళుతుండగా మార్గం మధ్యలో జారిపోయినది. అది ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది ఫోన్ నెంబర్ కు తెలియజేయగలరు.

ఇట్లు
యలమంచిలి పవన్ కుమార్,
పెద అవుటపల్లి,
సెల్..7036253355

పాస్ పోర్టు పోయినది

కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, హనుమాన్‌జంక్షన్, ఇందిరానగర్‌కు చెందిన సాజాపల్లి కృష్ణవేణి వెంకటేశ్వరరావుకు సంబంధించిన పాస్‌పోర్టు పోయినది. పాస్‌పోర్టు నెం. **R2787737** 28-2-2024వ తేదీన ఆటోలో బస్‌స్టాండ్‌కు వెళుతుండగా పాస్‌పోర్టు ఉన్న సంచి మరిచిపోయాను. తర్వాత ఎంత వెదికినా దొరకలేదు. ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది ఫోన్ నెంబర్ కు తెలియజేయగలరు.

సెల్..7036080235.

ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచి** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **గుంటి నాగలక్ష్మి** భర్త : గుంటి చంద్రయ్య, వయస్సు : 32సం॥, నివాసం: ఇంటి 3-69, గుర్రం పుల్లయ్య గారి బజారు, దబ్బాకుపల్లి గ్రామం, వత్సవాయి మండలం, ఎన్.టి.ఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావునసదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లయిములు, తనఖాలు,అగ్రిమెంట్‌లు,కోర్టువివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 7 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింట్ బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్థి

ఎన్.టి.ఆర్.జిల్లా, జగ్గయ్యపేట సబ్ డి॥, వత్సవాయి మండలం, వత్సవాయి గ్రామపంచాయితీ లిమిట్స్‌లో వుండబడిన వత్సవాయి గ్రామంలో ఆర్.యస్. నెం. 168-1, దాఖలా య. 1.57 సెంట్లు మిం.లే, **దాక్యుమెంట్ నెం. 4827/2023**,నీకు మేము దఖలు పరిచిన య.0.02 1/2సెంట్లు స్థలము ఇందులోని డోర్ నెం.6-126రు, అసెస్మెంట్ నెం.1048 రు గల ఆర్‌సిసి రేకు కప్పు గల ఇల్లు. కలప, కప్పు తలుపులు, దర్వాజాలు, కరెంట్ సర్వీసు నెం. 1424, యావత్తు కరెంట్ ఫిట్టింగ్స్, వగైరాలతో సహ హద్దులు : **తూర్పు** : మట్టపల్లి పద్మాగారి స్థలం కొంతవరకు, మేకల లింగయ్య గారి సొంత ఖాళీ దారి కొంతవరకు,**దక్షిణము** : మేకల బసవయ్య గారి ఇల్లు, **పడమర** : కాలువ, **ఉత్తరం** : సువర్ణకంటి వెంకటేశ్వర్లు గారి ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం, 9848022542

IN THE COURT OF THE VII ADDL DISTRCIT & SESSIONS JUDGE AT VIJAYAWADA
O.S.No.17/2023

Between:
1)Varri Anjamma
2)Garika Aadiseshulu
3)Natta Dhana Koteswara Rao
4)Done Nirmala
5)Annavarapu Sarada Kumari ...Plaintiffs

And

1)Kare Sukanya
2) Kare Raja Sekhar
3)Natta Chandra Sekhara Rao
4)Rampa Padmavathi
5)Kambhampati Venkateswara Rao
...Defendants

Defendant No.4

Rampa Padmavathi, W/o Virupaksha Rao, R/o.D.No.8-7-89/441/ph-2, Hatinapuram, B.D.Reddy gardens, PRT Colony, Ajmasguda, Ranga Reddy, Telangana-500079.

పై నెంబరు దావాను వాదులు, ప్రతివాదులపై దావా షెడ్యూల్ ఆస్తిని డిక్లరేషన్ నిమిత్తం దాఖలు చేయగా శ్రీ కోర్టువారు పై దావాలో 4వ ప్రతివాదికి దావా నోటీసు నిమిత్తం ది.15-4-2024వ తేదికి వాయిదా ఉండి ఉన్నది. కావున సదరు 4వ ప్రతివాది పైన ఉదహరించిన శ్రీ కోర్టు నందు సదరు ది. 15-4-2024వ తేదిన ఉదయం 10-30 నిమిషములకు హాజరై ఆక్షేపణలు ఉన్నా తెలుపుకొనవలెను. లేనిచో పరోక్షమున తీర్మానించబడును.

విజయవాడ,
తేది:5-3-2024

V.Ravendhra Nath,
Advocate for Plaintiffs

ఉద్యోగ ప్రకటన

సెయింట్ జోసఫ్స్ ఎయిడెడ్ ప్రైమరీ స్కూల్

పి.జూపూడి, ఇబ్రహీంపట్నం మండలం - 521456. ఎన్‌టిఆర్ జిల్లా.
గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు (C.C. No. 6800 of 2023 in W.P.No. 4058 of 2023)
మరియు Rc.No.7/A5/2024

కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారిణి గారి ఉత్తర్వుల ప్రకారం పై పాఠశాలలో ఈ క్రింద తెలుపబడిన ఎయిడెడ్ ఉద్యోగులముల కొరకు విద్యార్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను తేది : 21-03-2024 సాయంత్రం 5 గం॥ల లోపల పాఠశాల కరస్పాండెంట్ గారికి నేరుగా గాని, పోస్టు ద్వారా గాని పంపవలెను. అభ్యర్థి తమ విద్యార్హతలకు సంబంధించిన వివరములు, రెండు పాస్‌పోర్టు ఫోటోలు మరియు విద్యార్హత నకళ్ళను గెజిటెడ్ అధికారిచే ధృవీకరించి దరఖాస్తుకు జత చేయవలెను.

Name of the Post	No. of Vacancies	Roster Point	
SGT	2	R.P. No.1 OC (Women)	TET Pass
		R.P. No.2 SC (Women)	అభ్యర్థులకు ప్రాధాన్యత

- కరస్పాండెంట్

గ్రామ పంచాయితీ కార్యాలయము - శేరిదింటకుర్రు

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.4/2024 — **తేది: 12.03.2024**

కృష్ణాజిల్లా, గుడివాడ మండలం, శేరిదింటకుర్రు గ్రామ పంచాయతీ వారు 2024-2025 సంవత్సరమునకు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు ది: 17-03-2024 తేది మధ్యాహ్నం 3-00 గంటలకు పంచాయతి కార్యాలయమునందు పంచాయతీ కార్యదర్శిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు నిర్వహించబడి అదే రోజు 03-30 గంటలకు హాజరయిన టెండరు దార్ల సమక్షములో సదరు టెండర్లు తెరువబడును. టెండరు షరతులు మిగిలిన వివరములను ఈ కార్యాలయము పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

వ.నెం	పని వివరము	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా నిర్వహణ - 2 వ్యక్తి	రూ. 2000/-లు
2.	వీధి దీపముల నిర్వహణ - 1 వ్యక్తి	రూ. 1000/-లు
3.	స్వీపర్-1 వ్యక్తి	రూ. 1000/-లు

నోట్:- గతంలో పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు పంచాయతి నిల్వలను బట్టి పేమెంటు జరుపబడును.

సం// పి. పూర్ణచంద్రరావు
పంచాయతీ కార్యదర్శి
గ్రామ పంచాయతీ, శేరిదింటకుర్రు

గ్రామ పంచాయితీ కార్యాలయము - శేరివేల్పూరు

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 5/2024 — **తేది: 14.03.2024**

కృష్ణాజిల్లా, గుడివాడ మండలం, శేరివేల్పూరు గ్రామ పంచాయతీ వారు 2024-2025 సంవత్సరమునకు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు ది: 16-03-2024 తేది మధ్యాహ్నం 3-00 గంటలకు పంచాయతి కార్యాలయమునందు పంచాయతీ కార్యదర్శిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు నిర్వహించబడి అదే రోజు 03-30 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షములో సదరు టెండర్లు తెరువబడును. టెండరు షరతులు మిగిలిన వివరములను ఈ కార్యాలయము పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

వ.నెం	పని వివరము	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా నిర్వహణ - 1 వ్యక్తి	రూ. 1000/-లు
2.	వీధి దీపముల నిర్వహణ - 1 వ్యక్తి	రూ. 1000/-లు
3.	ఆఫీసు పనుల నిర్వహణ - 1 వ్యక్తి	రూ. 1000/-లు
4.	స్వీపర్-2 వ్యక్తి	రూ. 1000/-లు

నోట్:- గతంలో పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు పంచాయతి నిల్వలను బట్టి పేమెంటు జరుపబడును.

సం// పి. పూర్ణచంద్రరావు
పంచాయతీ కార్యదర్శి
గ్రామ పంచాయతీ, శేరివేల్పూరు

గ్రామ పంచాయితీ కార్యాలయము - సిద్ధాంతం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 4/2024 — **తేది: 014.03.2024**

కృష్ణాజిల్లా, గుడివాడ మండలం, సిద్ధాంతం గ్రామ పంచాయతీ వారు 2024-2025 సంవత్సరమునకు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు ది: 16-03-2024 తేది మధ్యాహ్నం 12-00 గంటలకు పంచాయతి కార్యాలయమునందు పంచాయతీ కార్యదర్శిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు నిర్వహించబడి అదే రోజు 12-30 గంటలకు హాజరయిన టెండరు దార్ల సమక్షములో సదరు టెండర్లు తెరువబడును. టెండరు షరతులు మిగిలిన వివరములను ఈ కార్యాలయము పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

వ.నెం	పని వివరము	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా నిర్వహణ - 1 వ్యక్తి	రూ. 1000/-లు
2.	వీధి దీపముల నిర్వహణ - 1 వ్యక్తి	రూ. 1000/-లు
3.	స్వీపరు - 1 వ్యక్తి	రూ. 1000/-లు

నోట్:- గతంలో పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు పంచాయతి నిల్వలను బట్టి పేమెంటు జరుపబడును.

సం// పి. పూర్ణచంద్రరావు
పంచాయతీ కార్యదర్శి
గ్రామ పంచాయతీ, సిద్ధాంతం

గ్రామ పంచాయితీ కార్యాలయము - చౌటపల్లి

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 6/2024 — **తేది: 014.03.2024**

కృష్ణాజిల్లా, గుడివాడ మండలం, చౌటపల్లి గ్రామ పంచాయతీ వారు 2024-2025 సంవత్సరమునకు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు ది: 17-3-2024 తేది ఉదయం 11 గంటలకు పంచాయతి కార్యాలయమునందు పంచాయతీ కార్యదర్శిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు నిర్వహించబడి అదే రోజు 12-30 గంటలకు హాజరయిన టెండరు దార్ల సమక్షములో సదరు టెండర్లు తెరువబడును. టెండరు షరతులు మిగిలిన వివరములను ఈ కార్యాలయము పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

వ.నెం	పని వివరము	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా నిర్వహణ - 2 వ్యక్తులు	రూ. 1000/-లు
2.	వీది దీపముల నిర్వహణ - 1 వ్యక్తి	రూ. 1000/-లు
3.	పారిశుధ్య నిర్వహణ - 5 వ్యక్తులు	రూ. 1000/-లు
4.	ఆఫీసు నిర్వహణ - 1 వ్యక్తి	రూ. 1000/-లు

నోట్:- గతంలో పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. మరియు పంచాయతి నిల్వలను బట్టి పేమెంటు జరుపబడును.

సం// పి. పూర్ణచంద్రరావు
పంచాయతీ కార్యదర్శి
గ్రామ పంచాయతీ, చౌటపల్లి

అధిక ధరలతో దోపిడీ

● పట్టించుకోని అధికారులు



ప్రజాశక్తి- గన్నవరం : గన్నవరం మార్కెట్‌లో నిత్యావసర వస్తువుల ధర దోపిడీ సాగుతోందని వినియోగదారులు చెబుతున్నారు. విజయవాడలో లేని రేట్లు ఇక్కడ ఉంటున్నాయని అంటున్నారు. వ్యాపారుల తీరు వల్ల ధరలు విపరీతంగా పెరిగాయనే మాట వినిపిస్తోంది. రైతు బజార్లో రేట్లు, గన్నవరంలో రేట్లు విని జనాలు పరేషాన్కు గురవుతున్నారు. కొన్ని సరుకుల రేట్లు వింటే కంగుతినాల్సిందే. ధరల నియంత్రణకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. కనీసం దుకాణాలపై దాడులు చేసి రేట్లు పరిశీలించిన పరిస్థితి లేదు. ఇలాగైతే కష్టమని మహిళలు అంటున్నారు. మంచి నూనెలు, పప్పులు, సబ్బులు, ఇతర సరకుల ధరలు విపరీతంగా పెంచేశారు. గత నెలరోజుల్లో ధరలు రోజూ పెరుగుతూనే ఉన్నాయి. పెట్రోల్ ధరలు పెరిగినప్పుడల్లా సరకుల ధరలు పెంచుతున్నారని చెబుతున్నారు. గన్నవరంలో మాత్రం వ్యాపారులు ఇష్టానుసారంగా ధరలు పెంచి జనాలను దోపిడీ చేస్తున్నారని విమర్శిస్తున్నారు. కోడిగుడ్డ రూ.6, కంది పప్పు కిలో రూ.120, మంచినూనె రూ.160, పామాయిల్ రూ.115, బియ్యం రూ.50 ధరలు ఉన్నాయి.

ఎక్కడా లేని రేట్లు గన్నవరంలోనే : లలిత



ఎక్కడా లేని రేట్లు గన్నవరంలో ఉంటున్నాయి. ఇక్కడ సరకుల ధర లు కూడా బాగా వసూలు చేస్తున్నారు. ఈవిధమైన దోపిడీ ఎక్కడా ఉండదు. అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదో తెలియడం లేదు. దాడులు చేయకుంటే సామాన్యుల జీవనంచాలా కష్టమమవుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించాలి.

ఈ దోపిడీకి అంతం ఎప్పుడో : కుమారి



గన్నవరంలో ధరల దోపిడికి అంతం ఎప్పుడో తెలియడం లేదు. పామాయిల్ కిలో రూ.140కి ఎగరడంతో కూర వండలేని పరిస్థితి వ చ్చింది. మిగిలిన సరకుల ధరలు దిగ డం లేదు. ఈ ధ రలతో పేదలకు మరింత ఇబ్బంది అవుతుంది. సామాన్యులకు అన్నీ కష్టాలే అవు తున్నాయి. అధికారులు వరుసగా దాడులు నిర్వహించి బోర్డులు పెట్టించాలి.



'చేయూత' చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-గుడివాడరూరల్ : ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చారని ఎంపీపీ గదె పుష్పరాణి పేర్కొన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంనందు వైయస్సార్ చేయూత నాలుగో విడత చెక్కులు పంపిణీ మండల పరిషత్ అధ్యక్షురాలు గద్దె పుష్పరాణి పంపిణీ చేశారు. చెక్కు మొత్తం రూ. ఐదు కోట్ల 52 లక్షల రూపాయలను 2938 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి జ్యోతి, మండల పార్టీ అధ్యక్షులు మట్ట జాన్ విక్టర్, గ్రామ సర్పంచ్ లు పాల్గొన్నారు.

డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్‌కు సత్కారం

ప్రజాశక్తి-మోపిదేవి : మండల పరిధిలోని పెదకళ్లేపల్లి గ్రామంలో ఉన్న దుర్గా పార్వతీ సమేత నాగేశ్వరస్వామి వారిని మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు గురువారం దర్శించుకున్నారు., ఆలయ ప్రధాన అర్చకులు బుద్ధు నాగవర ప్రసాద్ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఆలయ ప్రాశస్త్యాన్ని వివరించారు. ఆలయ అధికారి రమణ పర్యవేక్షణలో సింహాద్రి చంద్రశేఖర్, సింహాద్రి రామ్ చరణ్‌లను సత్కరించారు. నియోజకవర్గ పార్టీ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, ట్రేడ్ యూనియన్ రాష్ట్ర నాయకులు గుడివాక శివరావు, గ్రామ పార్టీ కన్వీనర్ గండు దుర్గారావు, వెంకటాపురం పంచాయతీ ఉపసర్పంచ్ కొక్కిలిగడ్డ వరుణ్, పెదకళ్లేపల్లి – 2 గ్రామ సచివాలయ కన్వీనర్ కళ్లేపల్లి గణేష్ గాంధీ, పెదకళ్లేపల్లి – 1 గ్రామ సచివాలయ కన్వీనర్ రమేష్ పాల్గొన్నారు.

చిరువోల్లంక నుంచి ప్రచారం ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బందరు పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు మొదట ఎన్నికల ప్రచారాన్ని గురువారం మండల పరిధిలోని దక్షిణ చిరువోలంక గ్రామం నుండి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తన తండ్రి సింహాద్రి సత్యనారాయణరావు ఏ విధంగానైతే నీతి నిజాయితీలతో రాజకీయాలలో కొనసాగి ప్రజలకు సేవలు అందించారో అదేవిధంగా తానుకూడా అటు వంటి నిబద్ధతతో నిజాయితీగా రాజకీయాలు చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ సనక సుబ్రహ్మణ్యం, గ్రామ పార్టీ నాయకులు బచ్చు నాగమల్లేశ్వరరావు, చంద్రశేఖరరావు తనయుడు రామ్ చరణ్ గ్రామస్తులు పాల్గొన్నారు.



మహిళలకు చీరలు పంపిణీ



చీరలు అందజేస్తున్న జనసేన పార్టీ నాయకులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రోగ్రాం కమిటీ ప్రధాన కార్యదర్శి మండలి దయాకర్ పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని పులిగడ్డ గ్రామంలో దయాకర్ నివాసం వద్ద జనసేన పార్టీ 11 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పార్టీ జెండాను అవనిగడ్డ వార్డు సభ్యురాలు మునిపల్లి శ్రీలక్ష్మి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు సాకారంతో 500 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు, విక్కు ర్తి రాంబాబు, ఎంపీటీసీ సభ్యులు బొప్పన భాను ,కటికల వసంత్, ఆర్టీసీనియర్ నాయకులు బచ్చు వెంకటాద్రి, రాష్ట్ర పార్టీ మత్స్యకార వికాస కార్యదర్శి లంకె యుగంధర్, మండల పార్టీ అధ్యక్షులు పుషణపు రత్న గోపాల్, బండ్రెడ్డి హరి బోసం పాపారావు, ఆ డప ప్రభాకర్ , తమిశ్ సాయి భార్గవ్, తదితరులు పాల్గొన్నారు

అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన



బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి – గుడివాడ : నెహ్రూ చౌక్ సెంటర్లో దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్‌తో కలసి మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని), గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫ్లై ఓవర్ విస్తరణలో భాగంగా కోతి బొమ్మ సెంటర్లో అంబేద్కర్ విగ్రహాన్ని తొలగిస్తుండగా ఆయనను గౌరవించాలనే ఉద్దేశ్యంతో తొలగించిన విగ్రహానికి ప్రతిగా నెహ్రూ చౌక్ సెంటర్లో విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కమిటీ సభ్యులు అవకాశం ఇస్తే కాంస్య విగ్రహాన్ని తాను ఇస్తానన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పొంగులేటి జయరాజు, కారె జోసెఫ్, మెండ కిరణ్‌కుమార్, బెజ్జం సువర్ణరాజు, కాకొల్లు రాజారెడ్డి, బొడ్డు చంటి, దోనే కోటిబాబు, రేమల్లి నీలాకాంత్, మామిళ్ళ ఎలీషా, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేసేందుకు డ్రామాలు : వెనిగండ్ల



ఎమ్మెల్యే కొడాలి నాని మళ్ళీ ప్రజలను మోసం చేసేందుకు డ్రామాలు ప్రారం భించాడని గుడివాడ టిడిపి ఇన్‌చార్జి వెనిగండ్ల రాము అన్నారు. గురు వారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఓట్ల కోసం నాని విగ్రహ రాజకీ యాలు ప్రారంభించాడన్నారు. గుడివాడలో అంబేద్కర్ కాంస్య విగ్రహం పెట్టిస్తానని నేను ప్రకటించిన అనంతరం, హడావుడిగా నెహ్రూ చౌక్‌లో శంకుస్థాపన చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇంత కాలం దళితులు గుర్తుకు రాలేదా అని ఆయన ప్రశ్నించారు.

డాక్టర్ వృత్తి పవిత్రమైనది

ప్రజాశక్తి మచిలీపట్నంరూరల్ : అన్ని వృత్తుల కన్నా డాక్టర్ వృత్తి చాలా ఉత్తమమైనదని, ప్రాణాలను కాపాడే శక్తి ఒక్క డాక్టర్కు మాత్రమే ఉంటుందని దానిని నిర్లక్ష్యం చేయకుండా అదృష్టంగా భావించి పనిచేయాలని ప్రముఖ న్యూరాలజిస్ట్ డా.ఎన్వి సుందరాచారి సూచించారు. గురువారం మచిలీపట్నం ఆసుపత్రిలో జరిగిన అసోసియేట్ ఎలక్షన్‌లో గెలుపొందిన డాక్టర్లను డాక్టర్ ఎన్వి సుందరాచారి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు మొదటిగా దేవుని ప్రార్థిస్తారని, ఆ తర్వాత డాక్టర్ కే చేతులెత్తిదండం పెడతారని ఈ విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. ఎలాంటి వారు వచ్చిన సక్రమంగా వైద్యం చేసి మంచి ఆరోగ్య వంతులుగా చేయవలసిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రతి ఒక్కరు వైద్యం పట్ల ఇష్టంతో చేసి ఒక రోగిని కాపాడితే మనం ఆ కుటుంబాన్ని ఆదుకున్నట్లుగా భావించాలన్నారు. అనంతరం డాక్టర్ ఎన్వి సుంద రాచార్యను పలువురు డాక్టర్లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎండి జనరల్ మెడిసిన్, ప్రొఫెసర్ హెచ్ ఒ డి డాక్టర్ ఆర్ నివేదితా ఎలక్షన్ లో గెలుపొందిన వారికి అభినందనలు తెలిపారు. అధ్యక్షులుగా ఎం డి అనాటమీ ప్రొఫెసర్ డా.ఆశాలత, హెచ్ఒడి వైస్ ప్రెసిడెంట్ గా ఎం డి డెర్మటాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డెర్మటాలజీ డా.పూర్ణిమ, ఉపాధ్యక్షుడు గా ఎం ఎస్ అసోసియేట్ ప్రొఫెసర్ డా.భరత్ సింగ్ లను ఎన్నుకున్నారు.

గ్రూప్-1 అక్రమాలపై విచారణ జరపాలని ధర్నా

ప్రజాశక్తి-కలక్టరేట్(కృష్ణా) : రాజ్యాంగబద్ధ సంస్థ అయిన సర్వీస్ కమిషన్‌ను కూడా రాజకీయ లబ్ధికి, అక్రమాలకు వేదిక చేసి సీఎం జగన్ రెడ్డి లక్షల మంది నిరుద్యోగుల నోట్లో మట్టికొట్టారని మచిలీపట్నం తెలుగుదేశం విద్యార్థి, యువత మండిపడింది. సర్వీస్ కమిషన్‌లో ప్రభుత్వ తీరును నిరసిస్తూ స్థానిక బస్టాండ్ సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలి యువత విభాగం ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ ఏపీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల నిర్వహణ, మూల్యాంకనంలో ప్రభుత్వ పెద్దల వైఫల్యాలు, కుట్రలకు నిరుద్యోగ యువత బలయ్యిందని అన్నారు. గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల నిర్వహణలో మునుపెన్నడూ లేని వివాదాలు ఎందుకు తలెత్తాయని, వాటికి కారణాలు ఏంటో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఏపీపీఎస్సీని రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చిందని, ఖాళీల భర్తీలో అక్రమాలకు పాల్పడడమే కాకుండా మూల్యాంకనం విషయంలో హైకోర్టును సైతం తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి, యువత నాయకులు ఎం డి.సలీం , డొక్కు సాయికృష్ణ,చిన్నం సురేష్ , పిన్నింటి అయ్యప్ప, కట్ట దుర్గ, అంగర మణి కుమార్, రవితేజ, అదిల్, నాగసాయి, శ్రీను పాల్గొన్నారు. ప్రజాశక్తి-అవనిగడ్డ : ఏపీపీఎస్సీ అభ్యర్థులను వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అవనిగడ్డ రాజీవ్ గాంధీ సెంటర్లో నిరసన తెలిపారు. గురువారం టిడిపి పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ సెంటర్లో జగన్మోహన్ రెడ్డి చిత్రపటాలను దహనం చేసి నిరసన తెలిపారు. అక్రమాలకు పాల్పడిన వారిపై తక్షణమే సిబిఐ విచారణ చేయాలని ఈ సందర్భంగా టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, బం డే రాఘవ, బచ్చు రఘునాథ్, మేడికొండ విజయ్, కూరాకుల ప్రసాద్, మండలి రామ్మోహనరావు పాల్గొన్నారు

ఇళ్లపట్టాలు పంపిణీ



ఇళ్లపట్టాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-పమిడిముక్కల : వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వం అని, పేద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారని హను మంతపురం గ్రామ సర్పంచ్ కలపాల రాంబాబు అన్నారు. పమిడిముక్కల మండల లోని హనుమంతపురం గ్రామంలో 87 మందికి రిజిస్ట్రేషన్ ఇళ్లపట్టాలు పంపిణీని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం వైసీపీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, సొంటి వెంకటేశ్వరావు, వీఆర్ఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పాలకుల నిర్లక్ష్యం వల్లే విజయవాడ వెనుకబాటు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు



సెంట్రల్ నియోజకవర్గంలో పర్యటిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబూరావు

ప్రజాశక్తి-అజిత్‌సింగ్ నగర్, విజయవాడ

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే రానున్న ఎన్నికల్లో సిపిఎం, కమ్యూనిస్టులకు అవకాశం ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సత్యనారాయణపురంలోని 33వ డివిజన్‌లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్యం వల్లే విజయవాడ నగరాభివృద్ధి కుంటుపడిందన్నారు. దేవాలయ భూములను కబ్జా చేయడం, దేవాలయ ఆస్తులను కబ్జా చేయడం, కబ్జా చేసిన ఆస్తులను కూడబెట్టి సంపాదించిన సొమ్మును ఇప్పుడు ఎన్నికల్లో కుమ్మరిస్తూ ఎన్నికల్లో గెలవడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. స్వాతంత్ర సమరయోధుల భవనాన్ని కబ్జా చేసిన వాళ్ల కొందరైతే, గుడిని గుడిలో లింగాన్ని కబ్జా చేసిన వారు మరికొందరని ధ్వజమెత్తారు. ఇవాళ ఇలాంటివారు పోటీకి అర్హులో కాదో ప్రజలు నిర్ణయించాలన్నారు. చెత్త పన్ను అన్నిచోట్ల రూ. 30 వసూలు చేస్తే, సత్యనారాయణపురం ప్రాంతంలో మాత్రం రూ.120 వసూలు చేస్తున్నారని, ఇదేనా సత్యనారాయణపురం ప్రాంతానికి ప్రత్యేకమైన అభిమానం అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఆంధ్ర మాల్యాద్రి, డివిజన్ బాధ్యులు ఎం.మురళీకృష్ణ, మోహనాచారి, సాగర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్స హెచ్ శ్రీనివాస్, కోట కళ్యాణ్, సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణరావు, ఎన్సి వాచ్ సుప్రజ, ఏ వెంకటేశ్వరరావు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

విజయవాడ నగరాభివృద్ధికి తీసుకున్న చర్యల గురించి బిజెపి, టిడిపి, వైసిపి నోరు విప్పాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు డిమాండ్ చేశారు. విజయవాడ సెంట్రల్ సిటీ భానునగర్‌లో 'మార్పు కోసం సిపిఎం పాదయాత్ర' గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాబూరావు మాట్లాడుతూ గుణదలలో 15 సంవత్సరాలుగా నిలిచిపోయిన ఫ్లైఓవర్ బ్రిడ్జిని పట్టించుకోలేదన్నారు. టిడిపి, వైసిపిలకు అసంపూర్తిగా ఉన్న మధురానగర్ అండర్ బ్రిడ్జి ఎందుకు నిలిపివేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. 2010లో భూసేకరణ చేసిన పశ్చిమ బైపాస్ రోడ్డు ఇప్పటికీ పూర్తికాలేదన్నారు. విభజన చట్టంలో పెట్టిన మెట్రో రైలు ఏమైందని ప్రశ్నించారు. రాజధాని అమరావతి పేరుతో సిఆర్‌డిఎ పరిధి మొత్తం అభివృద్ధి చేస్తామని ప్రవేశపెట్టిన ప్రణాళికలు ఏమయ్యాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజధాని అమరావతిని నాశనం చేశాయని విమర్శించారు. దశాబ్ద కాలంగా ఇతర నగరాలతో పోలిస్తే విజయవాడ నగరం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు. అందుకే రానున్న ఎన్నికల్లో బిజెపి, వైసిపి, టిడిపిలకు నగరవాసులు బుద్ధి చెప్పాలన్నారు. నగర అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తూ ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఎం, కమ్యూనిస్టులను విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం నుంచి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి.రమణరావు, కె.దుర్గారావు, కోట కళ్యాణ్, కృష్ణమూర్తి, సుప్రజ, శివ, బాలాజీ, మురళి, ఆశ, షకీలా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లక్ష్మణరావు

విఆర్ సిద్ధార్థకు డీమ్డ్ టు బి వర్సిటీ హోదా

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: కానూరులోని వెలగపూడి రామకృష్ణ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలకు 'డీమ్డ్ టు బి యూనివర్శిటీ సంస్థ' గా హోదా లభించిందని సిద్ధార్థ అకాడమి కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు తెలిపారు. మొగల్‌రాజపురంలోని సిద్ధార్థ అకాడమీలో గురువారం ఆయన విలేకరలతో మాట్లాడుతూ మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, భారత ప్రభుత్వంచే ఈ నెల 11వ తేదీన ప్రత్యేకంగా ఉత్తర్వులు అందచేశారన్నారు. యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ చట్టం 1956 నిబంధనలు ప్రకారం తమ కళాశాలకు డీమ్డ్ టుబి యూనివర్శిటీ లభించిందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నప్రసాద్ మాట్లాడుతూ ఇటువంటి ప్రతిష్టాత్మక హెూదాతో ఇంజనీరింగ్ టెక్నాలజీ, సైన్స్, సోషల్ సైన్స్, ఆర్ట్స్, హ్యూమానిటీస్, స్పోర్ట్స్ ఇతర విభాగాల ఫ్యాకల్టీలతో సాంకేతిక నైపుణ్య విద్యను అందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిద్ధార్థ అకాడమి అధ్యక్షులు చదలవాడ నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు మలినేని రాజయ్య, ట్రెజరర్ సురేడ్డి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఏసర్ ఎయిర్ కండీషన్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: ఇండ్కల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రానున్న వేసవి సందర్భంగా ఏసర్ ఎయిర్ కండీషనర్లను మార్కెట్లోకి విడుదల చేసినట్లు ఏసర్ రీజనల్ మార్కెటింగ్ ప్రతినిధి ఎం.ఎస్.రాజు తెలిపారు. నగరంలోని ఏసర్ సంస్థ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గృహోపకరణాల ఉత్పత్తిలో ఇండ్కల్ సంస్థ అగ్రభాగాన ఉందని తెలిపారు. 2024 సంబంధించి ఏసర్ ఎయిర్ కండీషనర్లను విడుదల చేసినట్లు తెలిపారు. ఆర్కిటిక్ ర్యాప్ కూలింగ్‌తో సహా ఐ సెన్స్, కూల్ స్ప్రేయర్, ఎయిర్ ఫ్లో మేనేజంగ్ వంటి అత్యాధునిక ఫీచర్లు ఉన్నాయని తెలిపారు.

విద్యార్థులకు కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-మైలవరం: స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థుల సహకారంతో మాదాల బుల్లయ్య మెమోరియల్ జిల్లా ప్రజా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల మైలవరం, లక్కిరెడ్డి పాపులమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్వడంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం పబ్లిక్ పరీక్షకు సంబంధించిన కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎల్బీఆర్ సీఈ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే హరినాథ రెడ్డి మాట్లాడుతూ పట్టుదల క్రమశిక్షణతో బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌బిఆర్‌సి కళాశాల పూర్వ విద్యార్థి గూడూరు నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రోడ్లు, డ్రైనేజీలు ప్రారంభం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ప్రజలు ఐదేళ్ల పాలనలో చేసిన అభివద్ధిని చూడాలని స్థానిక ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పేర్కొన్నారు. మండలంలోని రామచంద్రుని పేట గ్రామంలో రూ.75 లక్షలతో షేర్ మహమ్మద్ పేట నుండి రామచంద్రపేటకు నిర్మించిన రోడ్డు, రూ.3.60 లక్షలతో నిర్మించిన డ్రైనేజీలు, పంచాయతీ భవనాన్ని యువ నాయకులు సామినేని వెంకట కృష్ణప్రసాద్‌బాబుతో కలిసి గురువారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దుల రామకృష్ణ, అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, నాయకులు నరసింహారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌బికె, వెల్‌నెస్ సెంటర్లు ప్రారంభం


పట్టాలు పంపిణీ చేస్తున్న ఎంపి నాని

ప్రజాశక్తి-వత్సవాయి: మండలంలోని చిట్యాల గ్రామంలో రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, రూ.20.8 లక్షలతో నిర్మించిన వెల్‌నెస్ సెంటర్‌ను ఎంపి కేశినేని శ్రీనివాస్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను గురువారం ప్రారంభించారు. అనంతరం మారెళ్ల పుల్లారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో నాని మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనేక అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రతి గ్రామంలో రైతు భరోసా, సచివాలయాలు, వెల్నెస్ సెంటర్లు, సొసైటీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేస్తుంటే అది అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. ఉదయభాను మాట్లాడుతూ వ్యవసాయం దండగ అన్నవాళ్ల నోళ్లను మూయిస్తూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యవసాయ రంగాన్ని పండుగలా మార్చారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లపట్టాలు పంపిణీ

మండలంలోని చిట్యాల గ్రామంలో గురువారం జరిగిన కార్యక్రమంలో చిట్యాల, సింగవరం, లింగాల, వేమవరం గ్రామాల లబ్ధిదారులకు నవరత్నాలలో పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా ఇళ్ల పట్టాలను ఎంపీ కేశినేని నాని, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 31 లక్షల మందికి ఇళ్ల పట్టాలు అందించిన ఘనత జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు.

నథింగ్ ఫోన్ సేల్స్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: లండన్‌కు చెందిన టెక్ కంపెనీ నథింగ్ సంస్థ రూపొందించిన నథింద్ స్మార్ట్ ఫోన్ సేల్స్‌ను ప్రారంభించినట్లు సంస్థ రీజనల్ ఇన్‌ఛార్జి కె.ఈశ్వర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. క్రోమా, విజయ్ సేల్స్‌తో పాటు అన్ని ప్రముఖ అవుట్‌లెట్లలోనూ అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రామ్ బూస్టర్ టెక్నాలజీతో 20 జిబి రామ్ ద్వారా మెరుగుపరచినట్లు తెలిపారు. వేగవంతమైన పవర్ అప్‌కోసం 45 డబ్ల్యు ఫాస్ట్ ఛార్జింగ్ సౌకర్యం ఉందని తెలిపారు. డ్యూయల్ 50 ఎంపి రియర్ కెమేరా, 32 ఎంపీ ఫ్రంట్ కెమేరాతో పాటు ఫోన్ జీవితంలో మధురమైన జ్ఞాపకాలను పదిలం చేసుకునేదిగా ఉంటుందని తెలిపారు. బ్లాక్ అండ్ వైట్ రంగుల్లో ఫోన్ లభిస్తుందని తక్షణం బుక్ చేసిన వారికి ప్రత్యేక ఆఫర్లు కూడా ఉంటాయని తెలిపారు.

మహిళా ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు కృషి

ఏపి ఎన్‌జిఒ రాష్ట్ర అధ్యక్షులు శివారెడ్డి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ విభాగాలలో అంకిత భావంతో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులకు సంఘం ప్రారంభ దశ నుంచీ ఏపీ ఎన్జీజీవో సంఘం అండగా ఉందని, ఇక ముందు కూడా ఉంటుందని ఏపీ ఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.వి.శివారెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సంఘం జిల్లా, రాష్ట్ర విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని ఎన్జీజీవో సంఘం భవనంలో జరుగుతున్న మహిళా ఉద్యోగుల క్రీడల పోటీల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యపై ఏపీ ఎన్జీజీవో సంఘం చాలా వేగంగా స్పందించి పోరాటాలకు రూపకల్పన చేసిందని గుర్తు చేశారు. సంఘంలోని మహిళా విభాగం కూడా ఎంతో క్రియాశీలకంగా పోరాటాలలో పాల్గొందని పేర్కొన్నారు. మహిళా ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్న కార్యాలయాల్లో ప్రత్యేక సౌకర్యాల కల్పన కోసం ఏపీ ఎన్జీవో సంఘం కషి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ పురుషోత్తం నాయుడు మాట్లాడుతూ శాశ్వత ఉద్యోగులతో పాటు ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు, రోజువారీ విధానంలో విధులు నిర్వహిస్తున్న మధ్యతరగతి మహిళా ఉద్యోగుల పక్షాన కూడా సంఘం పోరాటాలు నిర్వహించిందన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించేందుకు ప్రభుత్వం ముందుకు రావడానికి కారణం ఎన్జీవో సంఘం చేసిన దశాబ్దాల పోరాట ఫలితమేనన్నారు. ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ మాట్లాడుతూ శుక్రవారం జరగనున్న బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర పురావస్తు శాఖ కమిషనర్ జి.వాణిమోహన్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మహిళా ఉద్యోగులు ఈ క్రీడాంశాలలో పెద్ద సంఖ్యలో పాల్గొనడం ఎంతో అభినందనీయమన్నారు. రెండో రోజైన గురువారం మహిళా ఉద్యోగులకు వ్యాసరచన, వక్తత్వము, పాటల పోటీలు, నృత్యాంశాల్లో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎండి ఇక్బాల్, క్యాపిటల్ సిటీ ప్రెసిడెంట్ నాగభూషణం, కార్యదర్శి సూర్యనారాయణ రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం విభాగం చైర్ పర్సన్ వి.నిర్మలకుమారి, కన్వీనర్ పి. మాధవి, కోశాధికారి శివలీల, రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శి బి. జానకి, మహిళ విభాగం రాష్ట్ర కార్యదర్శి బి. తులసీరత్నం తదితరులు పాల్గొన్నారు.


మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఉద్యోగినులు